
ఆంధ్ర సేఫ్ కంపెనీ
(H.O.) విజయవాడ-1.
బందరు రోడ్ - విజయవాడ-2
మెయిన్ రోడ్ - గుంటూరు.
ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు ఆఫీసు ఫర్నిచరు మొదలగునవి అనేక సంవత్సరముల అనుభవంతో తయారు చేసి యివ్వబడును.
ఫోన్ నం. 1441
2002
నేటికీ సంప్రదించండి

Regd. No. M. 1118

పంచాంగం 49 సంచిక 81

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

కె.వీ.వీ.గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనురాలనీయదు తలబాధలనునివారించును

301795

శుక్రవారం 22-6-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

17 కోట్ల కొత్త రాబడి కివీర్స్టు: 5 కోట్ల మేరకు పన్నులు: 10 కోట్లు రుణం

శాసనసభలో ఆర్థికమంత్రి చే 1962-63 బడ్జెట్ ప్రతిపాదన:

175 లక్షల మిగులు అంచనా

రెవిన్యూఖాతాలో రు. 115½ కోట్ల ఆదాయం: రు. 114 కోట్లు ఖర్చు సూచన

భూమిశిస్తు, అమ్మకంపన్ను, మోటార్ వాహనాలపన్ను పెంచాలని నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 22:

ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో రెవిన్యూ ఖాతాలో 1 కోటి 75 లక్షల మిగులు బడ్జెటును ప్రవేశపెట్టారు. 1962-1963 సంవత్సరానికి రెవిన్యూ ఖాతాకింద ఆదాయం రు. 115 కోట్ల 47 లక్షలు, ఖర్చు రు. 113 కోట్ల 72 లక్షలు చూపించారు.

ఈ సంవత్సరము 17 కోట్ల రూపాయలకు అదనపు ఆర్థికవనరులను చేకూర్చుకోవలసి వుందని సూచించారు. ఇందులో రు. 10 కోట్లు ప్రజలనుండి ఋణము చేస్తారు. ఎక్సయిజు, అమ్మకముపన్ను, తక్కావీఋణాలు, భూమిశిస్తు బకాయిలు వసూళ్ల వలన మరొక 2 కోట్లు రావచ్చునని అంచనా వేశారు. మిగతా రు. 5 కోట్లు కొత్తపన్నులద్వారా సమకూర్చుకొనవలసివుంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

ఈ సంవత్సరము రు 715.39 లక్షల లోటుతో ప్రారంభము కాగలదని ఆర్థికమంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వము నుండి మొత్తము 3091.02 లక్షల మేరకు ఋణ సహాయము లభిస్తుందనీ, బహిరంగ మార్కెట్ ఋణాల క్రిందను, చిన్న మొత్తాల పొదుపు పథకము మూలాల్లో వాటాక్రిందను రు 1300 లక్షలు వస్తుందనీ అంచనా వేయబడింది. ఋణాలు తిరిగి చెల్లించడానికి రు 1349.07 లక్షలు కేటాయించబడినవి. ఇవన్నీ పరిగణనలోనికి తీసుకున్నప్పుడు ఈ సంవత్సరము (1963 మార్చి 31 వ నాటికి) రు 631.36 లక్షలు లోటుతో ముగుస్తుందని భావించబడుతున్నది.

1962-63 సంవత్సరానికి మొత్తము పెట్టుబడి రు 8 కోట్ల 2981.09 లక్షలు వుంటుందని అంచనా వేయబడింది. దీనిలో రు 2641.70 లక్షలు ప్రణాళికకు సంబంధించినవి. కేంద్ర ప్రభుత్వముచే ప్రవేశపెట్టబడిన పథకములకుగాను రు 7.26 లక్షల మొత్తం కూడా ఇందులో చేరును. మిగిలిన రు. 449.89 లక్షలు ప్రణాళికేతర పథకాలకు సంబంధించినవి.

ఈ సంవత్సరము కొత్తపన్నుల ద్వారా రాష్ట్రప్రభుత్వము సమకూర్చదలచిన రు 8 కోట్ల రూపాయలకు భూమిశిస్తు, అమ్మకపుపన్ను, మోటారు బండ్లపై పన్ను హెచ్చింపడముద్వారా లభిస్తుంది.

భూమిశిస్తు సంబంధించినబిల్లు ప్రస్తుత సమావేశంలోనే ప్రవేశపెట్టబడుతుంది. మిగతా రెండు పన్నుల పెంపుదల కూర్చిన బిల్లులను ప్రభుత్వము త్వరలోనే ప్రకటించి రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడము జరుగుతుందని తెలుస్తున్నది. ఈ మూడు పన్నుల విషయం ఆర్థికమంత్రి తమ ప్రసంగములో మూడవ ప్రాయముగా తెలియజేశారు.

అణ్వస్త్ర పరీక్షల రద్దుకు వాషింగ్టన్, మాస్కోలలో దావాలు

భారత్ సహా 21 దేశాల శాంతివాదుల కృషి

వాషింగ్టన్, జూన్ 22:

అన్నిరకాల అణ్వస్త్ర పాటవపరీక్షలను నిలిపివేసేయత్నంలో వాషింగ్టన్, మాస్కో న్యాయస్థానాలలో పరీక్షా వ్యతిరేకోద్యమానికి చెందిన అంతర్జాతీయ సంఘంవారు దావాలు వేశారు.

22 దేశాలకు చెందిన 186 మంది వారులు నోబెల్ శాంతి బహుమానగ్రహీత డాక్టర్ లినస్‌పాలింగ్ నాయకత్వాన దావా వేశారు.

వాదులలో యింకా లారీ రసెల్, జాన్ కాలిన్స్, డాక్టర్ సకాయ (టోకియో విశ్వవిద్యాలయాధ్యక్షుడు) ప్రసిద్ధనాటకరచయిత జాన్ ఆస్బర్న్ కలరు.

రేడియోధార్మికశక్తిని, మృత్యుధూళిని వెదజల్లే అణ్వస్త్రాలను అమెరికా అణుశక్తి పరిశోధనసంఘం, సోవియట్ ప్రభుత్వం ప్రేల్చకుండా ఇంజక్షన్ ఉత్తరువులు జారీచెయ్యవలసిందని వాదులు కోరారు.

వాషింగ్టన్ జిల్లా కోర్టులోను, సోవియట్ ప్రాక్యూరేటర్ జనరల్ (మాస్కో) కార్యాలయంలోను అభియోగాలు అందజేశారు.

అమెరికా ప్రతివాదులుగా రక్షణ మంత్రి శ్రీ రాబర్ట్ మెక్నమారా, సోవియట్ ప్రతివాదులుగా రక్షణశాఖ అణ్వస్త్ర విభాగాధిపతి ఉదహరించబడినారు.

1958 ఏప్రిల్ నాలవ తేదీన వాషింగ్టన్, మాస్కోలలో ఇటువంటి దావాలే, ఈ వాదులలో చేరి కొంతమంది వేశారు. కొంటి ఫిర్యాదులు కొంటి ఫిర్యాదులను పోలివున్నవి.

అణ్వస్త్ర పరీక్షలవల్ల తమ సంతతికి కలుగగల ఉపద్రవాలను వాదులు తమ ఫిర్యాదులలో పేర్కొన్నారు.

వాదులలో క్రింది దేశాలవారు కలరు: భారత్, ఆస్ట్రియా, ఆస్ట్రేలియా, ఐస్‌లాండ్, యుగోస్లావియా, ఇటలీ, నార్వే, కెనడా, ఫిన్లాండు, ఫ్రాన్సు, బెల్జియమ్, న్యూజిలాండ్, బ్రిటన్, జపాన్, పశ్చిమ జర్మనీ, స్వీడన్, మెక్సికో, స్విట్జర్లాండు, ఇజ్రేల్, డెన్మార్క్, కొలంబియా, అమెరికా.

క్వేమోయ్, మాట్సూల కెదురుగా సేనలు

వాషింగ్టన్, జూన్ 21: క్వేమోయ్, మాట్సూదీవుల కెదురుగా చైనా తన భూభాగంపై పదాతి, విమానబలాలను వృద్ధి చేసుకోవడంపట్ల కమ్యూనిస్టు ప్రభుత్వం అందోళనపడ్డ గమనిస్తోందని వైట్‌హౌస్ ప్రతినిధి కాలింగర్ నేడు తెలిపారు.

1958 సంఘటనలవాటికంటె ఇప్పుడు జరిగే సన్నాహాలు విస్తృతమైనట్టివని అధికారులు చెప్పారు. ఈ ఉద్రిక్తత చూస్తే ఏదో దాడికి ప్రయత్నంగా కనపడిస్తోందని వివరించారు.

బొగ్గారో పరిశీలన

అమెరికన్ నిపుణుల బృందం రాక

న్యూఢిల్లీ, జూన్ 21: బొగ్గారో ఉక్కుకర్మాగార నిర్మాణపు కార్యాలను పరిశీలించేమిత్తం తొమ్మండుగురు సభ్యులుగల అమెరికను సాంకేతిక ఆర్థిక నిపుణులబృందం నేడు ఢిల్లీ వచ్చింది. వీరి నాయకుడు శ్రీ ఎరిక్ జాకోబ్ సెన్.

జూన్ 30 వ తేదీవరకు రాజధానిలో నే వుండే ఈ ప్రతినిధిబృందం ఉక్కు భారీపరిశ్రమలమంత్రి శ్రీ కుబ్రహ్మణ్యాన్ని జూన్ 28 న కలుస్తుంటారు.

అమెరికనుల దృష్టిలో బొగ్గారో ఎంతో లాభదాయకమో వీరు పరిశీలించుతారు.

వీరు ఢిల్లీలో ఉన్నకాలంలో తదితర మంత్రులను అధికారులను కూడా కలుస్తుంటారు. వీరు తమ నివేదిక తయారుచేయడానికి 7 మాసాలు తీసుకుంటారు.

రాష్ట్రంలో గిడ్డంగుల నిర్మాణానికి రు. 8 లక్షలు

గిడ్డంగి సంస్థ బోర్డు బడ్జెట్ సమావేశంలో మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21: ఇటీవల పునర్వ్యవస్థీకరింపబడిన ఆంధ్రప్రదేశ్ గిడ్డంగి సంస్థ వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావు అధ్యక్షతన క్రింద నిన్న సమావేశమయి ప్రస్తుత సంవత్సరానికి రు. 20,57,000 ల బడ్జెట్‌ను ఆమోదించింది.

గిడ్డంగిసంస్థ బోర్డుకు శ్రీ మీర్జా అన్వర్ బేగ్ మేనేజింగ్ డైరెక్టరుగా వుంటున్నారు.

గిడ్డంగుల నిర్మాణానికి రు 8,00,000 మాజీ హైదరాబాదు రాష్ట్రానికి చెందిన ట్రస్టు నిధులగిడ్డంగులను కొనివేయడానికి రు. 1,75,000లు ఇందులో కేటాయించారు.

గిడ్డంగిసంస్థకు 24 గిడ్డంగులు, 31 శాఖలకేంద్రాలవు. ఈ సంవత్సరం గిడ్డంగులను తెరువబోతున్నారు. కేంద్ర గిడ్డంగి సంస్థకు ఈ రాష్ట్రంలో 10 కేంద్రాలున్నాయి. 1962-63 వరకు గిడ్డంగులలో 11,00,000 క్వింటాల్సు పట్టుకోవున్నది. దాని మీద బ్యాంకులు రు. 2,10,000 ఋణంగా ఇచ్చాయి.

గిడ్డంగిసంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని కలిగించడానికి బోర్డు సూత్రప్రాయంగా అంగీకరించింది. సిబ్బంది జీతాల స్కేళ్ళను 1961 నవంబరు 1 నుంచి మార్చడానికి నిశ్చయించింది. గిడ్డంగుల నిర్మాణానికి ఆముదాలపల్లి, విజయనగరం, ప్రొద్దుటూరు, కాడిపత్రి, ధోనపట్టణాలలో స్థలాలను సేకరించాలని నిశ్చయించారు. ఖమ్మం, భువనగిరి, జడ్చర్ల, కర్నూలు పట్టణాలలో నిర్మాణం చురుకుగా కొనసాగుతున్నవి. కడప, చిత్తూరు, నెల్లూరులలో నిర్మాణం ప్రారంభమయింది.

ప్రజలపైపన్నులభారం చాలా తక్కువేనట

రాజ్యసభలో మొరార్జీ ప్రకటన: ఆర్థికబిల్లుకు సభ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 21: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కొత్తపన్నులను వసూలు చేస్తూ ప్రవేశపెట్టిన ఆర్థికబిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది. దీనితో ఈ ఏటి బడ్జెట్ ప్రతిపాదనల పరిశీలన, ఆమోదం కూడా పార్లమెంటు పూర్తి చేసినట్లయింది.

కమ్యూనిస్టునాయకుడు శ్రీ భూపేశ్ గుప్తా ప్రతిపాదించిన సవరణలన్నిటినీ సభవారు తోసిపుచ్చారు. ఖర్చుపన్నును రద్దుచేయాలనే ప్రతిపాదనను 1962 వరకు నిలుపుచేయాలనే ఒక సవరణ. ఆర్థికమంత్రి అందుకు సమాధానమిస్తూ. ఈ పన్నును ప్రవేశపెట్టినాలు గేళ్ళపాటు దాని వల్ల ప్రయోజనమేదీ కలగటంలేదనే సంగతి గుర్తించి రద్దు చేస్తున్నామని చెప్పారు.

కొత్తపన్నుల ప్రతిపాదనలను సమర్థిస్తూ, సామాన్యమానవుని వాటి ప్రభావం వుంటుందని కోవడం 'వట్టి భ్రమ' అని, పొగాకు, లేయాకులపై తిప్ప సామాన్య మానవునికి భారమయే పన్నులేవీ విధించలేదని చెప్పారు.

బ్యాంకులు, కొన్ని ఇతర పరిశ్రమలను జాతీయం చేయాలనే విజ్ఞప్తిని తోసివేస్తూ, కాంగ్రెసు సమ్మిశ్ర సామ్యవాదం, కమ్యూనిస్టుల పోలిజానికి భిన్నమయినట్టివని, కాంగ్రెసువారు ప్రయివేటు పెట్టుబడిదారీ విధానాన్ని గాని, ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానాన్ని గాని గుడ్డిగా నమ్మరని శ్రీ దేశాయి వివరించారు.

ప్రత్యేక ద్రవిడవాదు నిర్మాణాన్ని కోరుతున్న ద్రవిడ మున్నేట్రకజగం నాయకుడు శ్రీ అన్నాదురై ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ ఆర్థికమంత్రి ఇలా అన్నారు: "ఏ కొంతి లేవనాన్ని ప్రత్యేక ప్రయోజనాలను కోరుతున్న గౌరవ సభ్యుడు ఎంతో కాలం దాని కోసం ప్రాకులాడరని నా నమ్మకం. భారతదేశం పట్ల భక్తిభావాలు ఇంకా పెంపొందగలవని నా విశ్వాసం."

శ్రీ అన్నాదురై చర్చలో పాల్గొంటూ ప్రణాళిక పేరుతో ప్రజలను నిలువెల్లా దోచుకునే ఆర్థిక విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని, కొత్తపన్నులు విధించడానికి ఎన్నో కారణాలు చెప్పవచ్చునని, అయితే వాటిని ప్రజలు భరించలేరనే నిజమయిన మాత్రం నూటికి నూరుపాళ్లు సత్యమని చెప్పారు. శ్రీ అన్నాదురై తమ ప్రసంగంలో ద్రవిడవాదు ఆర్థిక సమస్యపేర్కొనకుండా ప్రభుత్వ ఆర్థిక విధానాలను విశదంగా విమర్శించారు. అయినప్పటికి శ్రీ భూపేశ్ గుప్తా ద్రవిడవాదు విషయం ప్రస్తావించగానే శ్రీ అన్నాదురై ఇలా అన్నారు, "మా విధానాన్ని మార్చుకోబోయేది లేదు. మేము నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి వుంటామని నిర్మొహమాటంగా చెబుతున్నాను."

ప్రదాశిక అమలు చేయడానికి మిశ్రమ ఆర్థిక విధానాన్ని అనుసరిస్తున్నందుకు విమర్శిస్తూ, కక్షిభావాలు, కలగలుపు విధానాలు అనుసరించడం ఒక నేరమని, ఆర్థిక వ్యవస్థలో మిశ్రమ విధానం చాలా పెద్ద నేరమని అన్నారు. ప్రామాణికమైన ఆర్థిక విధానాన్ని అనుసరించాలని సూచించారు. రు 118 కోట్ల ఆదాయపన్ను బకాయిలను రాబట్టుకొంటే క్రొత్తపన్నుల అవసరమే వుండదన్నారు. పదిహేనేళ్లుగా పాలిస్తున్న కాంగ్రెసు పక్షానికి పెట్టుబడిదారులు, భూస్వాములు సన్నిహితులవాలని, పేదవారి వోట్లు కావాలని శ్రీ అన్నాదురై విమర్శించారు.

శ్రీ టి. ఎస్. అవినాశలింగం చెట్టియార్ (కాం-మద్రాసు) కూడా మాటాడుతూ ఖర్చు పన్నును రద్దుచేయడం వ్యక్తిగతంగా తమకు ఇష్టం లేదన్నారు. డా. సీతాపరమానంద్ (కాం-మ.ప్ర) పరిపాలనలో అవినీతిని తొలగించడానికి ఇంకా తీవ్రమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీ గోపీకృష్ణ విజయవర్గీయ (కాం-మ.ప్ర) దక్షిణాది ప్రజల అభ్యర్థనలను మన్నించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

తెనాలి ప్రభుత్వానికి పెద్ద పరాజయం

ప్రజాప్రతినిధుల సభలో వ్యవసాయపంటల అదుపు బిల్లు త్రోసివేత

వాషింగ్టన్, జూన్ 22:

వ్యవసాయ ఫలసాయాల మిగుళ్లు ఒక భారంగా తయారైనందున ఉత్పత్తి తగ్గించడానికి తగు చర్యలు తీసుకునే అధికారం ఇచ్చే వ్యవసాయ బిలును ప్రతినిధులసభ నేడు 215-205 వోట్ల లేదాతో నిరాకరించింది. ఇది తెనాలి ప్రభుత్వానికి చాలా పెద్ద పరాజయం.

ప్రస్తుతం ఎలా ఈ మిగులుపంటను నిల్వచేయుటకు దానికి ప్రభుత్వానికి 100 కోట్ల డాలర్లు ఖర్చు అవుతున్నది. నేటి వాటింలో 204 కుగు డెమొక్రాట్లు ఒక రిపబ్లికను అనుకూలంగా వోటు చేయగా 167 మంది రిపబ్లికన్లు, 48 మంది డెమొక్రాట్లు వ్యతిరేకంగా వోటుచేశారు.

ఈ బిల్లువల్ల ప్రభుత్వ వ్యవసాయ శాఖకు అధికారాలు కుచ్చిన్ రకములపై ఆంక్షలు నిర్బంధాలు విధించబడగలవని రిపబ్లికన్లు వాదించారు.

ఒక రిపబ్లికన్ ఈ బిల్లుకు చింత వవరణ ప్రతిపాదించారు. అది, వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఖ్య ఎప్పుడూకూడా రైతుల సంఖ్యను మించరాదని... సభ్యులు పగలబడి నవ్వారు. సవరణ వీగిపోయింది.

ప్రధానోపాధ్యాయులకు ఎక్కౌంట్ టెస్టు

జులైలో పరీక్షలు; జూన్ 30 లోగా దరఖాస్తులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22: ఇకముందర పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వచ్చే జులైలో ఎక్కౌంట్ టెస్టు పరీక్ష జరుగుతుంది. జూన్ 30 వ తేదీలోగా జరిమానాలేకుండా ప్రభుత్వ పరీక్షల కమిషనరు కార్యాలయం, హైదరాబాదుకు దరఖాస్తులు పంపవచ్చు. జులై 9 లోగా ఒక రూపాయి జరిమానాతో పంపవచ్చును.

మంచులచట్టం

న్యూఢిల్లీ, జూన్ 21: అలంకార, పరిమళ ద్రవ్యాలను హానికరంగా, కలీ పదార్థులతో తయారు చేయటాన్ని నిరోధించే నిమిత్తం వాటిని మంచుల చట్టంలో చేర్చేటందుకు వుద్దేశించిన సవరణ బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

ఈ బిల్లును రాజ్యసభ ఇదివరకే ఆమోదించివుంది.

ENGINEERING DEGREES & DIPLOMAS

ఇంజనీరింగులో ఈ క్రిందకోర్సులనుచదువుకొనువారుదరఖాస్తు నుపంపవలెను
1. ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా) పరీక్ష (బి. ఇ కి సమానము)
2. ఓవర్సీర్ కోర్సు: (ముద్రాసు ప్రభుత్వ పరీక్ష)
3. ఆటోమొబైల్ ఇంజనీరింగ్: (ముద్రాసు, లండన్ పరీక్షలు)
షరా: పైన్నా లేక లెఖల పట్టభద్రులకు, I సం॥ డిగ్రీకోర్సు అభ్యర్థులకు, పి యు సి మరియు ఎస్.ఎస్.ఎల్.సి అభ్యర్థులకు (ఎస్.ఎస్.ఎల్.సి లో కొద్ది మార్కులతో తప్పినవారికూడా) తగుమిత్రులుగా బోధించుకోర్సులకు పనికలవు.

ఈ కాలేజి 1949 లో స్థాపింపబడినది. ఇండియాలో ఇన్ సంస్థలలో పెద్ద యిదియే పెద్దది. ఈ కాలేజియొక్క కార్యక్రమములను మంత్రులు, చీఫ్ ఇంజనీర్లు పొగడియున్నారు.

హాస్టలు సౌకర్యము ఉద్యోగసహాయం. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారమునకు రు.1 ఎం. ఒ. పంపగలరు, Principal, MADRAS COLLEGE OF ENGINEERING 97 Swaminaicken St; Madras.2 కు వ్రాయండి
C.G. పిందుమాధవ పట్టిఎస్.సి., బి.ఇ., ఎ.ఎం.ఐ.ఇ. (ఇండియా) ప్రిన్సిపాల్
కాలేజి 25-6-62 న ప్రారంభమగును.

చిత్ర నిర్మాతలకు హెచ్చరిక:

ముడి ఫిల్ము దిగుమతిలో కొత్తగా ఏర్పడిన కోతతో సహా 83⅓% తగ్గిపోవటంచేత కొత్త నిర్మాణాలకు ముడి ఫిల్ము లభించుట లేదు.

కోత కారణముగా ప్రస్తుతము నిర్మాణములో వున్న చిత్రములు పూర్తి అగుటకు దీర్ఘ కాలము పట్టవచ్చును.

లభ్యమవుననుకొన్న ఎస్. టి. సి. స్టాకు కూడా ఇప్పుడు అనుమానాస్పదమైనది.

కొత్త చిత్రములు ప్రారంభించుటకున్నూ, చిత్రములు విడుదల చేయుటకున్నూ పూనుకొనవద్దని చిత్ర నిర్మాతలకు విజ్ఞప్తి.

ఈ తీవ్రమైన 83⅓% కోత కారణముగా ఏర్పడిన అసహాయ స్థితికి చేంబరువారు విచారించుచున్నారు. ఇది పరిశ్రమకు గొప్ప ఉపద్రవము.

సౌత్ ఇండియన్ ఫిల్ము చేంబర్ ఆఫ్ కామర్స్

ముద్రాపకుల సహకార సంఘం

హైదరాబాద్, జూన్ 21: ముద్రాపకులకు ముద్రణా పరికరాలను సరఫరాచేయడానికి ఒక సహకార సంఘాన్ని ప్రారంభించుటకు ముద్రాపకుల సంఘం నిశ్చయించింది. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రామానుజదాసు సహకార సంఘానికి ప్రధాన నిర్వాహకులుగా వుంటారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సాంకేతిక విద్యాశాఖ
నోటిఫికేషను

ఆంధ్ర రాష్ట్రమునందలి గూడూరులోగల ప్రభుత్వ పాలీటెక్నిక్స్, మైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, ప్రభుత్వ సిరమిక్ ఇన్‌స్టిట్యూటులలో 1962–63 వ సంవత్సరానికి డిప్లొమా కోర్సులలో ప్రవేశముల విషయమై.

1. (a) ఈ శాఖయొక్క పరిపాలన ఆధీనంలోనున్న పై ఇన్‌స్టిట్యూషన్లలోని మొదటి యేడాది డిప్లొమా కోర్సులు, ఆటోమొబైల్ ఇంజనీరింగు పోస్టు డిప్లొమా కోర్సులలో ప్రవేశం పొందునిమిత్తమై నివాసస్థలం దృష్ట్యానూ, విద్యా యోగ్యతల దృష్ట్యానూ, తదితర అర్హతల దృష్ట్యానూ అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతంలో నివసిస్తున్న అభ్యర్థులు ఆంధ్ర ప్రాంతంలోని శిక్షణ సంస్థలలో మాత్రమే ప్రవేశం కొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు అర్హులు. అట్లే తెలంగాణా ప్రాంతంలో నివసిస్తున్న అభ్యర్థులు తెలంగాణాలో గల శిక్షణసంస్థలలో మాత్రమే ప్రవేశం నిమిత్తం దరఖాస్తులు పెట్టుకొనుటకు అర్హులు. కొన్ని కోర్సుల విషయంలోనూ, కొన్ని ప్రత్యేక సందర్భాలలోను చేయబడిన స్థానాల కేటాయింపుకు ఇది వర్తించదు.

(b) ఆంధ్రప్రదేశ్ అవతరణ ఫలితంగా రెండు ప్రాంతాలకు అనగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు బదిలీ చేయబడినటువంటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులపై సరాసరి ఆధారపడువారు అనగా వారి కొడుకులు, కూతుళ్లు కూడా ఆయా ప్రాంతాలకు కేటాయించిన స్థానాలకు ప్రవేశానికి దరఖాస్తులు పెట్టవచ్చును.

(c) ఆంధ్రప్రాంతములో నివసించేవారు కాకున్నా, కేంద్రప్రభుత్వోద్యోగములో ఆంధ్ర ప్రాంతమునందు పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వోద్యోగుల బిడ్డలు, యీ కోర్సులకు దరఖాస్తు చేయు కాలములో ఆంధ్ర ప్రాంతీయులుగా పే భావించబడి, ఆంధ్రప్రాంతంలో వారు పనిచేయుచున్న లేక బదిలీ చేయబడిన జిల్లావాసులుగా రూపొందుచు ఆంధ్రప్రాంతమునకు ఈ కోర్సులలో కేటాయించిన సీట్లకు ప్రవేశము పొందనర్హులుగా భావింపబడుదురు. అయితే వీరు తాము చెందిన వర్గము వారితో అనగా షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు లేక యితరులతోపాటు ఆయా జోనులవారితో మెరిట్ ప్రాతిపదికపై ప్రవేశమునకు పోటీ చేయవలసి యున్నది.

I (ఎ) మరియు I(సి) వర్గములకు చెందిన అభ్యర్థులు నేటివిటీ సర్టిఫికేట్లు జాబులుచేయ నవసరంలేదు. ఈ వర్గములకు చెందినవారు తాము దరఖాస్తు చేయుచాటికి తమ తల్లిదండ్రులు, తాము దరఖాస్తు చేయుచున్న ప్రాంతమునకు చెందిన జిల్లా ఆఫీసులలో పనిచేయుచున్నట్లే ఆ ఆఫీసు అధికారులనుండి తగుమైన సర్టిఫికేటు జాబులు చేయవలెను. రాష్ట్రములోని తెలంగాణా ప్రాంతములో ఉద్యోగముచేసే కేంద్రప్రభుత్వ ఉద్యోగుల బిడ్డలకు యివ్వబడే కన్‌సెషనులు, ఆ ప్రాంతములో పనిచేసే కేంద్ర ప్రభుత్వ అధికారులకు యివ్వబడును. అట్లేవిధముగా వారి కుమారులు/కుమార్తెలకు తెలంగాణా ప్రాంతంలోని సీట్లకు ప్రవేశమిచ్చుటకు కూడా కన్‌సెషనలు వుండవు.

II. రాష్ట్రంలోని ఒక ప్రాంతములో నివసిస్తూ, మరొక ప్రాంతములోని శిక్షణ సంస్థలో బోధించే ఏడైనా కోర్సులలో ప్రవేశంకొరకు దరఖాస్తులుపెట్టే అభ్యర్థుల నిమిత్తమై దిగువ విధంగా స్థానాలు ప్రత్యేకించటం జరిగినది :—

నెం:	కోర్సు, శిక్షణసంస్థ పేరు	ప్రత్యేకించిన స్థానాల సంఖ్య
1.	కాకినాడలోని ఆంధ్రపాలిటెక్నిక్‌లో సివిలు ఇంజనీరింగులో లైసెన్సియేట్ కోర్సు.	5 స్థానాలు (తెలంగాణా ప్రాంతవాసులయిన అభ్యర్థుల కొరకు)
2.	కాకినాడలోని ఆంధ్రపాలిటెక్నిక్‌లో ఫిషరీస్ టెక్నాలజీ, వాటర్ కేషన్‌లలో లైసెన్సియేట్ కోర్సు.	4 స్థానాలు (తెలంగాణా ప్రాంతవాసులైన అభ్యర్థుల కొరకు)
3.	ప్రభుత్వ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు.	తెలంగాణా ప్రాంతవాసులైన అభ్యర్థుల కొరకు పాటరీస్ & రిఫ్రాక్టరీస్ కోర్సుకు 4 స్థానాలు, గాజు & సిరామిక్ కోర్సుకు 3 స్థానాలు.
4.	హైదరాబాదులోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్ కోర్సు.	ఆంధ్ర ప్రాంత వాసులయిన అభ్యర్థుల కొరకు 10 స్థానాలు.
5.	గూడూరు & కొత్తగూడెములోని గవర్నమెంటు మైనింగ్ ఇన్‌స్టిట్యూషనులలో లైసెన్సియేట్ ఇన్ మైనింగ్ ఇంజనీరింగు కోర్సు.	తెలంగాణా ప్రాంతపు సీటిటిజీ గలవారికి కొత్తగూడెం, గవర్నమెంటు మైనింగ్ ఇన్‌స్టిట్యూటునందు 10 సీట్లు

III. రాష్ట్రంలోని రెండు ప్రాంతాలూ, ఆంధ్ర ప్రాంతంలోని మూడు మండలాలూ, తెలంగాణా ప్రాంతంలోని రెండు మండలాలలో గల శిక్షణసంస్థలలో ప్రవేశంకొరకై వేరువేరు రంగులలో ముద్రితమైన దరఖాస్తుఫారములు లభిస్తాయి. సరైన దరఖాస్తు ఫారం పొందడానికి వీలుగా అభ్యర్థులు దరఖాస్తుఫారముల కొరకు ప్రాంతీయుడు తాము ఏ ప్రాంతానికి, మండలానికి చెందినదీ స్పష్టముగా పేర్కొనవలెను. ఈ ప్రకటనయొక్క 6 వ పేరాలో తెలిపిన విధంగా తమకు సంబంధించిన డిప్లొమాకోర్సుకు దరఖాస్తు ఫారములకొరకు అభ్యర్థులు వ్రాయవలెను. ఒక దరఖాస్తు ఫారం ఖరీదు 50 న. పై. లు. ఈ పైకాన్ని తమకు అవసరమైన దరఖాస్తు ఫారము సరఫరా చేయు ప్రిన్సిపాల్ కార్యాలయములో కొంటెనువద్ద రొక్కంగా చెల్లించవచ్చును. లేదా ఆయన పేరిట ఎండార్స్ చేసి, క్రాస్ చేసిన భారత తపాలా ఆర్డరును పంపించవచ్చును. మనియార్డర్లు, తపాలా బిళ్లలు స్వీకరించబడవు. దరఖాస్తు ఫారములకొరకు వ్రాయునప్పుడు 9 అం. × 4 అం. ల సైజు గల కవరుపై స్వంత చిరునామా వ్రాసి 15 న. పై. ల తపాలా బిళ్లలు అంటించి పంపవలెను. దానితోపాటు తపాలా అధికార్లు జారీ చేసిన 50 న. పై. ల క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరు తప్పనిసరిగా పంపించవలెను. పోస్టల్ ఆర్డరు 1962 జూన్ 14 వ తేదీకి లోపుదై ఉండకూడదు. పై పద్ధతి ననుసరించలేని అభ్యర్థన పత్రాలూ, అరవ పేరులో పేర్కొన్న అధికారులుగాక ఇతరులకు పంపుకొనే అభ్యర్థనపత్రాలు పరిశీలింపబడవు. ఒక పర్యాయం చెల్లించిన ఫీరుదు ఎట్టి పరిస్థితిలోగాని వాపసు యివ్వబడదు.

(ii) ప్రతికోర్సునూ విడివిడిగా దరఖాస్తులు దాఖలు చేయవలెను.

(iii) అభ్యర్థి నివసిస్తున్న ప్రాంతం లేదా మండలంలోని ఒకటికంటె ఎక్కువ శిక్షణసంస్థలలో అభ్యర్థి శిక్షణపొందగోరిన కోర్సుబోధింపబడుచున్నప్పటికీ అతడు ఆ కోర్సుకు ఒకటి మాత్రమే దరఖాస్తుక్రమే దాఖలుచేయవలెను.

IV. శిక్షణ సంస్థలు, కోర్సులు.

ఆటోమొబైల్ ఇంజనీరింగు పోస్ట్ డిప్లొమాకోర్సు మినహా మిగిలిన కోర్సులన్నీ మూడు సంవత్సరాలవి. ఈ ఒక్కొక్క కోర్సుమాత్రం ఒకసంవత్సరానిది.

(అ) ఆంధ్ర ప్రాంతం.

1. ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడు.
   - (ఎ) సివిల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
   - (బి) మెకానికల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
   - (సి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
   - (డి) రేడియో ఇంజనీరింగులో లైసెన్సియేట్.
   - (ఇ) ఫిషరీస్ టెక్నాలజీ & వాటర్ కేషన్లలో లైసెన్సియేట్.
   - (ఎఫ్) ఆటోమొబైల్ ఇంజనీరింగులో పోస్ట్ డిప్లొమా కోర్సు.
2. ప్రభుత్వ పాలిటెక్నిక్, శ్రీకాకుళం.
3. ప్రభుత్వ పాలిటెక్నిక్, విశాఖపట్టణం.
4. ప్రభుత్వ పాలిటెక్నిక్, విజయవాడ.
5. ప్రభుత్వ పాలిటెక్నిక్, గుంటూరు.
6. ప్రభుత్వ పాలిటెక్నిక్, నెల్లూరు.
7. ఎస్.వి. ప్రభుత్వ పాలిటెక్నిక్, తిరుపతి.
8. ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రొద్దుటూరు.
9. ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురం.
10. ప్రభుత్వ పాలిటెక్నిక్, నంద్యాల.
11. ప్రభుత్వ మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు.
   - (ఎ) సివిల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
   - (బి) మెకానికల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
   - (సి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
12. ప్రభుత్వ సిరమిక్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు
   - (అ) పాటరీస్, రిఫ్రాక్టరీస్.
   - (ఆ) గాజు, సిరామిక్.

(ఆ) తెలంగాణా ప్రాంతం

1. ప్రభుత్వ పాలిటెక్నిక్, హైదరాబాదు
   - (ఎ) సివిల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
   - (బి) మెకానికల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
   - (సి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
   - (డి) టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
   - (ఇ) ఆటోమొబైల్ ఇంజనీరింగులో పోస్ట్ డిప్లొమా కోర్సు.
2. ప్రభుత్వ పాలిటెక్నిక్, నిజామాబాద్ సదరం.
   - (అ) సివిల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
3. ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్.
   - (ఆ) మెకానికల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
4. ప్రభుత్వ పాలిటెక్నిక్, నిజామాబాద్.
   - (ఇ) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.
5. ప్రభుత్వ మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, కొత్తగూడెం. — మైనింగ్ ఇంజనీరింగులో లైసెన్సియేట్.

V (i) ఈ శిక్షణ సంస్థలలో అభ్యర్థుల ఎన్నిక, ప్రవేశాల నిమిత్తమై ఆంధ్రప్రాంతం దిగువ పేర్కొన్న విధంగా మూడు మండలాలుగా విభజించబడినది :—

1. ఉత్తర మండలం : శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు,
2. కేంద్ర మండలం : తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలు.
3. దక్షిణ మండలం : అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాలు.

(ii) తెలంగాణాప్రాంతం దిగువవిధంగా రెండు మండలాలుగా విభజించబడినది :—

1. నగరముల మండలం : హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలు, హైదరాబాదు జిల్లా.
2. జిల్లా మండలం : తెలంగాణా ప్రాంతంలోని మిగిలిన 8 జిల్లాలు

జంటనగరముల మండలానికి చెందిన అభ్యర్థులు, హైదరాబాదులోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో మాత్రమే ప్రవేశానికి దరఖాస్తులు పెట్టవలెను. జిల్లా మండలమునకు చెందిన అభ్యర్థులు తెలంగాణాలోని ఇతర జిల్లాలలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్‌లకే ప్రవేశానికి దరఖాస్తులు పెట్టుటకు అర్హులు. కొత్తగూడెం, గూడూరులోని మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, గూడూరులోని సిరమిక్ ఇన్‌స్టిట్యూట్ లలోనూ, సివిల్, ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగు కోర్సులు మినహా యితర కోర్సులలోనూ, ఆటోమొబైల్ ఇంజనీరింగు పోస్ట్ డిప్లొమా కోర్సులలోను ప్రవేశముకొరకు తెలంగాణాలోని ఉభయమండలాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుటకు అర్హులు.

VI. నిర్ణీత దరఖాస్తుఫారాలు దిగువ పేర్కొన్న ప్రిన్సిపాల్స్‌నుండి పొంది, తెగినవిధంగా అన్ని వివరాలు పూర్తి చేసిన పిదప దరఖాస్తులు ఎక్కడినుంచియితే తీసుకున్నారో ఆ ప్రిన్సిపాల్ పేర రిజిస్టరు పోస్టులోగాని లేక స్వయముగా వెళ్ళిగాని 1962 జూలై 5–వ తేదీ సా॥ 5 గంటలలోగా అందజేయాలి.

1. ఆంధ్రప్రాంతములోని పాలిటెక్నిక్‌లలో ఖాళీలకు దరఖాస్తులు:–

(ఎ) ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్, విశాఖపట్నంకు మైనింగ్ ఇంజనీరింగులో లైసెన్సు కోర్సు, గూడూరులోని ప్రభుత్వ పింగాణి సంస్థలోని కోర్సులకుతప్ప అన్నికోర్సులకు, ఉత్తరజోను వాస్తవ్యులైన అభ్యర్థులు దరఖాస్తులను పంపాలి.

(బి) ప్రిన్సిపాల్, ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడకు మైనింగ్ ఇంజనీరింగులో లైసెన్సుకోర్సు, గూడూరు ప్రభుత్వ పింగాణి సంస్థలోని కోర్సులు తప్ప, మిగతా అన్ని కోర్సులకు, సెంటర్ జోను వాస్తవ్యులైన అభ్యర్థులు దరఖాస్తులను పంపాలి.

(సి) ప్రిన్సిపాల్, శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్, తిరుపతికి మైనింగు ఇంజనీరింగులో లైసెన్సు కోర్సు, గూడూరు ప్రభుత్వ పింగాణి సంస్థలోని కోర్సులుతప్ప మిగతా అన్ని కోర్సులకు, దక్షిణాదిజోను వాస్తవ్యులయిన అభ్యర్థులు దరఖాస్తులను పంపాలి.

2. తెలంగాణా ప్రాంతం పాలిటెక్నిక్‌లలో ఖాళీలకు దరఖాస్తులు :

ప్రిన్సిపాల్, గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాదు వారికి మైనింగు ఇంజనీరింగులో లైసెన్సియేట్‌కు తప్ప ఇతర కోర్సులన్నింటికిన్ని మరియు గూడూరు గవర్నమెంటు సిరమిక్ ఇన్‌స్టిట్యూటులోని కోర్సులకున్నూ, రాష్ట్రములోని తెలంగాణా ప్రాంతమందలి జంటనగరాల వాస్తవ్యులకున్నూ తెలంగాణా జిల్లాల వాస్తవ్యులకున్నూ పంపాలి.

3. గవర్నమెంటు మైనింగ్ ఇన్‌స్టిట్యూటు, గూడూరు & కొత్తగూడెం మరియు గవర్నమెంటు సిరమిక్ ఇన్‌స్టిట్యూటు, గూడూరు నందలి కోర్సులకుదరఖాస్తులు ప్రిన్సిపాలు, ప్రభుత్వ మైనింగ్ ఇన్‌స్టిట్యూటు, గూడూరుకు గూడూరు మైనింగు ఇంజనీరింగులో లైసెన్సు కోర్సు, ప్రభుత్వ పింగాణి సంస్థలోని కోర్సులకు ప్రాంతాలు లేక వర్గాలతో నిమిత్తం లేకుండా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను పంపాలి.

VII. పై న వివరించినట్లుగా నిర్ణీత ఫారాలలోగాకుండా ఇతరవిధంగా పంపిన దరఖాస్తులు, పై ఉదహరించిన ప్రిన్సిపాల్స్‌కుగాకుండా ఇతరులకు పంపిన దరఖాస్తులు గడువు తరువాత అందిన దరఖాస్తులు, సరిగా పూర్తిచేయని దరఖాస్తులు ఎటువంటి నోటీసు లేకుండానే తృణీకరింపబడుతాయి.

VIII. ప్రవేశానికి యోగ్యతలు :

1. ఆంధ్ర లేక తెలంగాణాప్రాంతాల అభ్యర్థులెవరైనా పదో ఎల్.సి.ఇ., ఎల్.ఎం.ఇ., ఎల్.ఇ.ఇ., ఎల్.ఆర్.ఇ., ఎల్.టెలి–కం–ఇంజనీరింగ్ లేక ఎల్. మైనింగ్ ఇంజనీరింగులలో ప్రవేశింపగోరువారు దిగువ పేర్కొన్న యోగ్యతలలో ఏదో ఒకటి కలిగిఉండాలి.

(ఎ) ప్రీ–టెక్నలాజికల్ కోర్సు లేక అకడమిక్ కోర్సు ఎన్నుకొని 1951 లో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో ఉత్తీర్ణులై యూనివర్సిటీ కోర్సులకు ప్రవేశార్హతకలిగి లేక పబ్లిక్ సర్వీసులలో చేరడానికి యోగ్యత లేక దానికి సమానమైన యోగ్యత కలిగివుండాలి. లేదా

(బి) విభజించిన కోర్సుక్రింద ఇంజనీరింగు సబ్జక్టులతో కంపోజిట్ లెక్కలు లేక ప్రీ టెక్నలాజికల్ కోర్సులను ఎన్నుకొని 1952 ఆతరువాతి సంవత్సరాలలో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో ఉత్తీర్ణులై యూనివర్సిటీ కోర్సులకు ప్రవేశార్హత కలిగివుండి లేక పబ్లిక్ సర్వీసులలో చేరడానికి అర్హత లేక దానితో సమానమైనయోగ్యత కలిగివుండాలి. లేదా

(సి) లెక్కలలో ఎకడమిక్ కోర్సు లేక ప్రీ టెక్నలాజికల్ కోర్సును ఎన్నుకొని ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో ఉత్తీర్ణులై, పబ్లిక్ సర్వీసులకు ప్రవేశార్హతతోపాటు పరిగణింపబడిన విశ్వవిద్యాలయం ఇంటర్ III–వ భాగం (లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ) లో లేదా గుర్తింపబడిన విశ్వవిద్యాలయం ప్రీ–యూనివర్సిటీ కోర్సు లెక్కలు, శాస్త్రశాస్త్రాలలో లేదా విడిగా ఎస్.ఎస్.ఎల్.సి. కంపోజిట్ లెక్కల పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. లేదా

(డి) లెక్కలు ప్రత్యేక సబ్జక్టుగా మెట్రిక్యులేషన్ లేక హైచ్. ఎస్. సి. లేక లేక హైచ్. ఎస్. సి. (టెక్నాలజీ) లేక దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులవాలి. లేదా

(ఇ) ఇంజనీరింగు సబ్జక్టులతో లేక లెక్కలు, సైన్సు గ్రూపుతో హయ్యరు సెకండరీ సర్టిఫికేట్ పరీక్ష బహుళార్థసాధక పాఠశాలలో (12వ తరగతిపరీక్ష) గాని లేదా దానితో సమానమైన పరీక్ష ఉత్తీర్ణులై యూనివర్సిటీ కోర్సులకు లేదా పబ్లిక్ సర్వీసులకు ప్రవేశార్హత కలిగివుండాలి.

2. మత్స్య శాస్త్రంలో లైసెన్సుకోర్సు, వాటర్ కేషన్ కోర్సులో ప్రవేశించదలచినవారు ఆంధ్ర, తెలంగాణాలలో ఏ ప్రాంత వారైనప్పటికీ క్రింద ఉదహరించిన యోగ్యతలలో ఏదో ఒకటి పొందివుండటం అవసరం.

(ఎ) ఎకడమిక్ కోర్సు లేక ప్రీ–టెక్నలాజికల్ కోర్సు ఎన్నుకొని 1951 లో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో ఉత్తీర్ణులై యూనివర్సిటీ కోర్సు లేక పబ్లిక్ సర్వీసుకు ప్రవేశార్హత లేక సమానార్హత కలిగివుండాలి. లేదా

(బి) సాధారణ లెక్కలు లేక కంపోజిట్ లెక్కలలో ఏదో ఒకదానితో ఎకడమిక్ లేక ప్రీ–టెక్నలాజికల్ కోర్సును ఎన్నుకొని ఎస్. ఎస్. ఎల్. సి. 1952 లో గాని ఆతరువాతగాని యూనివర్సిటీ కోర్సులకు లేక పబ్లిక్ సర్వీసుకు ప్రవేశార్హత లేక సమానార్హతలు కలిగివుండాలి. లేదా

(సి) లెక్కలు లేక సైన్సు అప్షనల్ సబ్జక్టులుగా మెట్రిక్యులేషన్ లేదా హైచ్.ఎస్.సి. లెక్ హైచ్.ఎస్.సి. (టెక్నాలజీ) లేక దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి. లేదా

(డి) ఇంజనీరింగ్ సబ్జక్టులు లేక లెక్కలు లేక సైన్సుగ్రూపుతో హయ్యరు సెకండరీ సర్టిఫికేట్ పరీక్ష బహుళార్థసాధక పాఠశాలల్లో (12–వ తరగతి పరీక్ష) ఉత్తీర్ణులై యూనివర్సిటీ కోర్సులకు లేదా పబ్లిక్ సర్వీసుకు ప్రవేశార్హత లేక సమానార్హతలు కలిగివుండాలి.

3. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో దేనికి చెందినవారైనా గూడూరులో ప్రభుత్వ పింగాణిసంస్థ కోర్సులో చేరగోరేవారు దిగువ యోగ్యతలు కలిగి ఉండాలి :—

ఎస్. ఎస్. ఎల్. సి./మెట్రిక్యులేషన్/హైచ్.ఎస్.సి./మల్టీ పర్పస్ స్కూళ్ళలో 12–వ తరగతియందు పరీక్ష కావాలి లేదా దానికి సమానమైన అర్హతలతో యూనివర్సిటీ చదువులకు లేక పబ్లిక్ సర్వీసు పరీక్షలకు యోగ్యత వుండాలి. లేదా

4. ఆంధ్ర, తెలంగాణాలలో ఏ ప్రాంతంవారైనా ఆటోమొబైల్ ఇంజనీరింగులో పోస్ట్–డిప్లొమా కోర్సులో చేరడానికి క్రింద యిచ్చిన యోగ్యతలు ఉండాలి :—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతికవిద్య, శిక్షణాబోర్డు నిర్వహించిన ఎల్.ఎం.ఇ. పరీక్షలోగాని, దానితో సమానమైనదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గుర్తించిన పరీక్షలోగాని ఉత్తీర్ణులై వుండాలి.

5. రాష్ట్రములోని తెలంగాణాప్రాంతమునకు చెందిన అభ్యర్థులు లెఖలు (అప్షనల్ అండ్ ఎలిమెంటరీ) జనరల్ సైన్సు మరియు బోషల్ స్టడీస్‌నందు క్వాలిఫయింగ్ పరీక్షలో మొత్తమ్మీద 45% కంటే తక్కువ తీసిన, వారు తమ దరఖాస్తులు పంపుటకు అర్హులుగాదు; అయితే వెనుకబడిన తరగతులకు చెందినవారైన యీ మార్కులు 40% కి తగ్గింపబడును. షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలవారికి 35% కి తగ్గింపబడును. ఆంధ్రప్రాంతమునకు చెందినవారికి మార్కులు లిఖిత క్రింద విధముగా వుండవలెను.

షెడ్యూల్డు కులములు/షెడ్యూల్డు తెగలు ... 40%
ఇతరులకు 45%

6. ఎక్కువ విద్యార్హతలు కలిగినవారికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడును.

ఏ కోర్సులకైనా ఎన్నికచేసేటప్పుడు, విభజించిన కోర్సులక్రింద ఇంజనీరింగు సబ్జక్టులతో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష గాని, హైచ్.ఎస్.సి. (టెక్నాలజీ) పరీక్ష గాని, ఇంజనీరింగు సబ్జక్టులలో హయ్యర్ సెకండరీ (మల్టీ పర్పస్ స్కూళ్ళలో 12 వ తరగతి పరీక్ష) సర్టిఫికేట్ పరీక్ష గాని ఉత్తీర్ణులైనవారికి కొంత ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుంది.

7. గూడూరులోని ప్రభుత్వ పింగాణీ సంస్థ కోర్సులో ప్రవేశాల ఎన్నికకు ఇతర యోగ్యతలు అందరికీ ఒకటే ఐనా, పింగాణీ ఫ్యాక్టరీలు సిఫారసు చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

IX. వయః పరిమితులు :

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు, పింగాణీ సంస్థలో చేరేవారు జూలై 1 నాటికి వయస్సు 15 సంవత్సరాలు నిండి 21 సంవత్సరాలు పూర్తికాకూడదు. మైనింగు సంస్థలలో ప్రవేశించేవారు జూలై 1 నాటికి 17 నిండు నిండి 21 సంవత్సరాలు దాటకూడదు. అయితే గరిష్ట వయఃపరిమితి వెనుకబడిన తరగతులు, ఆంగ్లో–ఇండియన్ కులాలకు ఒక సంవత్సరం, షెడ్యూల్డు కులాలు, తెగలవారికి 3 సంవత్సరాలవరకు సడలించబడుతుంది. కనీస వయోమితి మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ సడలించటం ఉండదు.

ఆటోమొబైల్ ఇంజనీరింగులో పోస్ట్–డిప్లొమా కోర్సులో చేరేవారికి వయఃపరిమితి ఏమీ ఉండదు.

X. ఇతర యోగ్యతలు అన్నీ సమానంగా అన్ని కోర్సులలోనూ స్త్రీలు కూడా చేరడానికి అర్హులే.

XI. ప్రవేశాలకు సన్నకునే పనితో సంబంధం వున్న ఏ అధికారిపై అయినా సిఫారసుల వత్తిడి తెచ్చిన అభ్యర్థులు అయోగ్యులుగా పరిగణింపబడుతారు.

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు
డైరెక్టర్, సాంకేతిక విద్యాశాఖ.

ఉస్మానియా ప్రీ మెడికల్ ఫలితాలు

హైదరాబాద్, జూన్ 22 : ఈ సంవత్సరం ఏప్రిల్‌లో జరిగిన ప్రీ–మెడికల్ పరీక్షలో ఈదిగువ విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

డిస్టింక్షన్ గడించినవారు :
61 రజియా సుల్తానా.
186 మహమ్మద్ నిజాం ఆలీఖాన్.
269 అంజాదీ ఆలీ.

184 224 79 225 66 187 208 274 164 359 211 319 419 188 416 71 326 165 189 341 348 178 289 406 97 116 317 80 94 194 347 245 254 72 188 207 138 199 304 70 178 191 138 339 129 226 346 380 165 167 101 358 184 325 340 342.

పాస్ :—63 64 65 68 69 78 74 75 76 77 78 81 82 84 85 87 89 91 92 93 95 96 98 99 100 2 3 4 6 7 9 10 14 15 18 20 21 22 23 24 25 26 27 30 31 32 35 37 39 40 41 42 44 45 46 48 49 50 52 55 57 58 59 66 68 69 70 71 72 74 75 76 78 79 80 81 82 90 92 93 95 96 97 98 200 12 4 5 8 9 10 12 13 14 15 16 17 18 19 21 22 27 28 35 36 37 38 42 44 46 47 49 51 52 53 55 56 59 60 61 62 63 64 65 66 67 68 70 71 72 73 75 76 77 78 79 80 81 82 84 85 86 87 89 90 91 92 93 94 98 300 1 3 5 6 15 16 18 20 22 23 24 27 28 30 31 32 33 34 36 37 38 44 45 48 50 52 53 54 55 56 57 62 63 64 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 81 85 86 87 89 90 91 92 94 95 96 97 98 99 400 1 2 3 4 5 7 8 9 10 11 12 13 14 15 17 20 21 22 683.

ఈ దిగువ విద్యార్థులు పరీక్షలు పూర్తి చేశారు.

160 162 307 308 310 311 318 425.

ఈ దిగువ విద్యార్థులు వారి నెంబర్ కెదురుగా పేర్కొన్న సబ్జెక్టులలో తప్పారు.

426 ఫిజిక్స్.
431 కెమిస్ట్రీ.
433 ఇంగ్లీషు.
439 ఫిజిక్స్.
451 ఫిజిక్స్.

ప్రీ అగ్రికల్చర్

డి స్టింక్షన్ : 462 ఎ. బి. భూషన్.
470 టి. రామారెడ్డి.
460 సర్ దేశపాండే మురళీధర్

పాస్ : 459 461 464 465 466 468 469 472 473 474 476 477 478 479 482 483 484 485 486 487 489 494 496 497 498 501 502 505 506 507 509 510 512 514 515 517 518 520 521 522 523 528 526 527 531 532 535 536 537 540 541 542 543 547 551 554 555 556 557 558 559 560 562 563 564

పరీక్ష పూర్తి చేసినవారు . 565 566 567 568.

475 విద్యార్థి ఇంగ్లీషులోతప్పాడు.

ప్రీ వెటర్నరీ

పాస్ 570 571 572 573 574 575 576 577 578 579 584 586 588 589 592 593 595 598 599 600 601 603 604 605 606 610 613 614 617 621 622 626 629 630 634 635 636 637.

సబ్జెక్టులలో తప్పినవారు
588 ఇంగ్లీషు
591 ఇంగ్లీషు
607 కెమిస్ట్రీ
609 కెమిస్ట్రీ
640 జూలజీ

ప్రీ ఇంజనీరింగ్ డిస్టింక్షన్

692 జి. ఎస్. శేషాద్రి
690 ఆర్. వరప్రసాదరావు

పాస్: 648 647 648 652 658 654 655 657 660 [illegible] 34 665 671 672 682 687 691 693 695 696 698 700 704.

పరీక్ష పూర్తి చేసినవారు 678 679 680 681 685 686 707 708 710 711 712 713 714.

సబ్జెక్టులలో తప్పినవారు:
645 ఇంగ్లీషు
649 ఇంగ్లీషు
661 ఇంగ్లీషు
662 ఫిజిక్స్
666 ఇంగ్లీషు
670 ఇంగ్లీషు
678 ఇంగ్లీషు
699 డ్రాయింగ్
705 డ్రాయింగ్

ప్రీ టెక్నాలజీ

పాస్ : 717 718 720

క్రీడాంగణం

వింబుల్డన్ డ్రా:
మొదటి రౌండులో కృష్ణన్ తో బ్రెజిల్ ప్రవీణుని పోటీ
రాడ్ లేవర్‌తో నరేశ్ కుమార్ పోటీ

లండన్, జూన్ 20 : భారత ప్రవీణుడు 'పద్మశ్రీ' రామనాథన్ కృష్ణన్ వింబుల్డన్ ఛాంపియన్‌షిప్స్ మెడిటేరియన్‌లో బెల్జియన్ ఆటగాడు ఇ. డ్రోసార్ట్‌తో ఆడుతారు. మరొక భారతీయుడు నరేశ్ కుమార్ కు ఆస్ట్రేలియా ఛాంపియన్ రాడ్ లేవర్ కు మధ్య పోటీ జరుగుతుంది. జూన్ 26 న పోటీలు ప్రారంభమవుతాయి.

వింబుల్డన్ ఛాంపియన్‌షిప్స్ పోటీల డ్రాలు నేడిక్కడ ప్రకటించారు. రాడ్ లేవర్ తో నరేశ్ కుమార్, ఫ్లాండ్ ఆటగాడు డేవిజల్ లాల్ ఆడతారు. గెలిచినవాళ్ళతో జయదీప్ ముఖర్జీ పోటీచేస్తారు.

ప్రకాశం

[తెలుగులో వార్తలు: ఉ॥ 6; మ॥ 1-50; సా॥ 7
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

శనివారం, జూన్ 23 :

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి ర

2¼ లక్ష టన్నుల అమెరికన్ గోధుమలు

జులై ఆగస్టులలో దిగుమతి

న్యూఢిల్లీ, జూన్ 20: అమెరికాతో చేసుకున్న కప్పందం ననుసరించి ఈ సంవత్సరం జూలై లేక ఆగస్టులో 2,50,000 టన్నుల అమెరికన్ గోధుమలను దిగుమతి చేసుకోనున్నట్లు నేడు లోక్‌సభలో ఆహార, వ్యవసాయ శాఖల సహాయమంత్రి, శ్రీ ఎ. ఎం. థామస్ చెప్పడిచేశారు.

ఒంగోలు 19-6-62 } కనిగల్లుల పిచ్చయ్య, నన్ను,

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డరు బుక్ చేయుటకు ఏజెంటులు కావలెను. మంచి కమీషన్ అందజేయబడును. వివరాలకు వ్రాయండి:

AJANTA ART CALENDAR MFG CO.
Post Box No. 255, MADRAS-1.

బహిరంగ ప్రకటన

తేది 19-6-57 న, కుటుంబమున గతింపబడిన మండెప శ్రీ కె. పిచ్చయ్య గారు మరణించినందున, మొదట్న కని గబ్బాల పిచ్చయ్య & సన్సు, ఒంగోలు వారి హక్కు సంస్థలో మార్పు ఏర్పడి, అతని స్థానమును కుటుంబమున కంతటికి పెద్దగా నుండు శ్రీ కె. వెంకటేశ్వరులు సంక్రమింపచేసుకొనియున్నారు. సదరు కూర్పునకు అమోదించుటకై జాయింటు కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్స్, మద్రాసు వారికి కావలసిన దరఖాస్తులు పంపియున్నాము. ఇందు కవరికైనా ఆక్షేపణలున్న యెడల యీ రోజు మొదలు 31 దినములలోగా వారికి వ్రాస్తూ, మాకు తెలుపగోరడమైనది.

ఒంగోలు 19-6-62 } కనిగల్లుల పిచ్చయ్య & సన్సు,

కావలి కాలేజి, కావలి (నెల్లూరు జిల్లా)

ఈ కాలేజి 18-6-62 వ తేదీ ప్రారంభించబడినది

బోధింపబడు కోర్సులు:

ప్రీ - యూనివర్సిటీ

పార్టు I (ఎ): ఇంగ్లీషు & I (బి): తెలుగు

పార్టు II (ఎ): హ్యూమన్ ఆఫ్ మెంటు

II (బి): మేథమేటిక్స్, ఫిజికలు సైన్సెస్ మరియు కామర్సు లేక ఎకనమిక్సు & సివిక్సు లేక అడ్వాన్సు తెలుగు లేక మ్యూజిక్.

ఫిజికలు సైన్సెస్, బైలాజికల్ సైన్సెస్ మరియు కామర్సు లేక ఎకనామిక్సు & సివిక్సు లేక అడ్వాన్సు తెలుగు లేక వరల్డు హిస్టరీ లేక మ్యూజిక్.

మూడు సంవత్సరముల డిగ్రీ కోర్సులు

పార్టు I: బి. ఎ. (జనరలు & స్పెషలు) బి. ఎస్‌సి. (జనరల్ & స్పెషలు) & (ఎ) ఇంగ్లీషు (బి) తెలుగు బి. కాం. డిగ్రీ కోర్సులకన్నింటికి సమానము. (సి) జనరల్ ఎడ్యుకేషన్.

పార్టు II: బి. ఎ. (జనరలు) డిగ్రీ:

ఎకనమిక్సు	స్టాటిస్టిక్స్	అకౌంటెన్సీ
ఎకనమిక్సు	హిస్టరీ	పొలిటిక్సు
తెలుగు	హిస్టరీ	పొలిటిక్సు
ఇంగ్లీషు	హిస్టరీ	పొలిటిక్సు

పార్టు II: బి. ఎ. (స్పెషల్) డిగ్రీ:

మెయిన్	I అడిషనల్	II అడిషనల్
ఎకనమిక్సు	స్టాటిస్టిక్సు	అకౌంటెన్సీ
ఎకనమిక్సు	హిస్టరీ	పొలిటిక్సు
తెలుగు	ఇంగ్లీషు	బాటనీ
ఇంగ్లీషు	హిస్టరీ	పొలిటిక్సు
ఇంగ్లీషు	తెలుగు	బాటనీ

పార్టు II: బి. ఎస్‌సి. (జనరల్) డిగ్రీ:

మేథమేటిక్సు	ఫిజిక్సు	కెమిస్ట్రీ

పార్టు II: బి. ఎస్‌సి. (స్పెషల్) డిగ్రీ:

మెయిన్	I అడిషనల్	II అడిషనల్
మేథమేటిక్సు	ఎకనమిక్సు	స్టాటిస్టిక్స్
ఫిజిక్సు	మేథమేటిక్సు	కెమిస్ట్రీ
బాటనీ	ఫిజిక్సు	కెమిస్ట్రీ

పార్టు II: బి. కామ్ డిగ్రీ

బి.ఎ. డిగ్రీ తరగతులయందు హిస్టరీ, తెలుగు లేక ఇంగ్లీషు మెయినులుగా తీసుకొను కూర్మగుబుద్ధిగల విద్యార్థులకు మూడు స్కాలర్ షిప్పులు ఒసగబడును.

విద్యార్థులకు (పురుషులకు) హాస్టలు వసతి గలదు.

విద్యార్థినులకు (స్త్రీలకు)న్ను హాస్టలు వసతి కలదు.

అర్హులైన పేదవంటి విద్యార్థులకు స్కాలర్ షిప్ సొమ్ము రు. 100/- నుండి రు. 300/- వరకు యివ్వబడును.

దరఖాస్తుఫారము & ప్రాస్పెక్టసులకు రెక్టరు, విశ్వోదయ, కావలివారికి రు. 3-50 చెల్లించి పొందవచ్చును.

వరా: పై మేనేజిమెంటువారిచే బెజవాడ గోపాలరెడ్డి స్కూలు ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌నందు పాయంకాలపు వేళలందు విద్యార్థులకు, మ్యూజిక్, డ్యాన్సు & పెయింటింగు బోధించుటకు ప్రత్యేక వసతులు యేర్పాటు చేయబడినవి.

కావలి, 18-6-62 } రెక్టరు, విశ్వోదయ.

ప్రతిపనికి

Myers or Wasp

మైయర్స్ లేక వాస్ప్

ఆటోమేటిక్ ఎలెక్ట్రిక్ పంపులు

నమ్మకము, పిడిభారములు, నిర్వహణ పర్యవసానాలు

వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ (పై) లిమి.

డిపో నెం. 49.

330, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.

హైదరాబాద్ డిపో: 2670-74, ఘాస్‌మండి రోడ్, సికిందరాబాద్ (ఎ. పి.)

కాశ్మీర్లో ముప్ఫయ్యారు ఎన్నికలు జరిగినా జనవాక్యంతో పోలవట!

భద్రతామండలిలో వెనుజులా ధోరణి: ముఖాముఖి చర్చలే ఏకైక మార్గమని విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్) జూన్ 21:

కాశ్మీర్ సమస్యను భారత్-పాకిస్తాన్‌లు ప్రత్యక్షసంప్రతింపుల ద్వారా చర్చించాలని గతరాత్రి జరిగిన భద్రతామండలి సమావేశంలో వెనిజులా ప్రతినిధి సెనార్ కార్లోస్ సోసారా డ్రిగ్జ్ సూచించారు.

ఈ విధంగా ఇంతకుముందు మండలి సమావేశంలో ఎనిమిది తీర్మానాలు ఇదే సూచనను చేశాయి.

కాశ్మీర్ విషయంలో బలప్రయోగానికి పూనుకొనమని ఉభయదేశాలూ ప్రకటించాయి. అందువల్ల కాశ్మీర్ విషయంలో మండలి గతంలో చేసిన తీర్మానాలను, అందుగల ప్రధానసిద్ధాంతాలనూ పురస్కరించి పరస్పర అవగాహనా సుహృద్భావాలతో ఉభయపక్షాలూ వీలైనంత త్వరలో ముఖాముఖి చర్చలకు పూనుకొనవలసిందని అభ్యర్థించటం తప్ప మండలి మరేమీ చేయకపోవటం మంచిది. ఆవిధంగా అంతిమ నిర్ణయం కొరకు ప్రజాభిప్రాయం కోరితే ఇవ్వాలి' అని వెనిజులా ప్రతినిధి అన్నారు.

భారత్‌లో విలీన మైన కాశ్మీర్ ప్రాంతంలో జరిగిన ఎన్నికలు 1948,49 లలో భద్రతామండలి చేసిన తీర్మానాలలో ప్రస్తావించిన జనవాక్య సేకరణతో పరిపోలవలసిన అయన అన్నారు.

భారత్ పాకిస్తాన్‌ల విషయంలో నియామితమైన సమితిసంఘం ఈ రెండు తీర్మానాలనూ రూపొందించిందనీ, వీటిని ఉభయపక్షాలు అంగీకరించాయనీ, ఈ ఒప్పందాలు అంతర్జాతీయ తీరహక్కు కెందినవి కావటంవల్ల ఏదో ఒక పక్షానికి రాజ్యాంగంకానీ, వీటిని సవరించజాలదనీ 1951,57 లలో మండలిలో ఆమోదించిన తీర్మానాలలో ఈ విషయం విదితమైందనీ ఆయన అన్నారు.

భారత్‌లోని కాశ్మీర్ ప్రాంతంలో జరిగిన ఎన్నికలు ఎంతో ఖర్చుతోనూ, ప్రజాస్వామ్యబద్ధంగానూ జరిగినా భారత్ పాకిస్తాన్‌లలో విలీనమయ్యే విషయంలో కాశ్మీర్ ప్రజలను ఉన్నపాళాన సంప్రతించటం జరుగలేదనీ, అందువల్ల అలాంటి ఎన్నికలను విలీనం విషయంలో జనవాక్య సేకరణగా పరిగణించటానికి వీలు లేదనీ ఆయన అన్నారు.

1948, 49 తీర్మానాలను అమలు జరుపలేదని ఉభయపక్షాలూ పరస్పరం నిందించుకున్నాయనీ, సమస్యలు విపరీతాస్పదంగా, విభిన్న వివరణలతో ఉన్నందువల్ల ఎవరిబాధ్యత ఎంతవరకూ అని నిర్ణయించటం చాల కష్టమనీ, ఏమైనా ఈ రెండు తీర్మానాలకూ ఇప్పటికీ విలువఉందనీ, వాటిని మన్నించాలనీ ఆయన అన్నారు.

కాశ్మీర్‌లోని ప్రస్తుత పరిస్థితికి సంబంధించి ఇతర విషయాలతోబాటు న్యాయశాస్త్ర ప్రాతిపదికకూడ ఉందనీ, ఇది తాత్కాలికమనీ, ఇందువల్ల సాయుధ సంఘర్షణ తప్పిపోయిందనీ ఆయన అన్నారు.

1948, 49 తీర్మానాలు అమలు జరుగక పోవటానికి అసలుకారణం ఏదైనా కావచ్చునని, అయితే ఆవాటినుండి 14 సంవత్సరాలు గడిచిపోయాయనీ, ఈ కాలంలో అనేక సంఘటనలు జరిగాయనీ, అందువల్ల ఆనాటి పరిస్థితులు మారిపోయాయనీ కూడ ఆయన అభిప్రాయపడ్డారు.

అందువల్ల మండలి తీర్మానాలలోని ప్రధాన సిద్ధాంతాలను తిరస్కరించకుండా కొత్త పరిస్థితులను కూడ గణనలోకి తీసుకొని పరిష్కార సాధనకు కొత్తగా ప్రయత్నాలు చేయాలని ఆయన సూచించారు.

పరిస్థితులు ఈ విధంగా ఉన్నందున కాశ్మీర్ సమస్యను ఉభయపక్షాలవారూ ముఖాముఖి సంప్రతింపుల ద్వారానే చర్చించటం మంచిదని తమ ప్రతినిధి బృంద అభిప్రాయపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

ఉభయదేశాల రాజనీతిజ్ఞుల దూరదృష్టి, విజ్ఞానంవల్ల పరిష్కారానికి అడ్డంకులు తొలగిపోగలవనీ, ఉభయ ప్రజలకు శ్రేయోదాయకమైన విధంగా ఒక పరిష్కారాన్ని సాధించబడగలదనీ ఆయన ఆశించారు.

ఇటలీ ప్రతినిధి శ్రీ జెనియల్ స్కిన్‌టజర్ ప్రసంగిస్తూ ప్రస్తుతం కాశ్మీర్ సమస్య నెదుర్కొంటున్న ఇబ్బందులు నుండి బయటపడాలంటే ఉభయపక్షాల ముఖాముఖి సంప్రతింపులే గత్యంతరమనీ, పైనుండి పరిష్కారాన్ని విధించటానికి వీలులేదనీ, పరిష్కారం ఉభయపక్షాల ఇచ్ఛద్వారానే సాధ్యమనీ అన్నారు. ఓర్పుతో నిగ్రహంతో ఉండటం చాల ముఖ్యమనీ, వాతావరణాన్ని రెచ్చగొట్టకుండా ప్రశాంతి పరచటానికి ఉభయ ప్రభుత్వాలూ విజ్ఞతతో విదితుణతో వ్యవహరించాలనీ ఆయన అన్నారు.

శాంతి భద్రతలకు ప్రమాదం ఏర్పడిందనే కారణంగా సమస్యను అత్యవసరంగా పరిశీలించటానికి సమావేశం ఏర్పాటుచేయబడిందనీ, ఆ ప్రమాదం పూర్తిగా అంతరించకపోయినా ఈ నాడంత పెద్ద ప్రమాదపరిస్థితి ఏమీలేదని అందువల్ల భయాందోళనలను విడనాడి మండలి ఈ సమస్యను పరిశీలించవచ్చునని ఆయన అన్నారు. గత తీర్మానాలు అమలుజరుగటానికి రూపొందించినపద్ధతి పరిష్కారానికి దోహదంకున్నదనీ, అయినా సమస్యా పరిష్కారానికి ప్రయత్నిచటంమండలిబాధ్యతఅనీఆయనఅన్నారు. నిష్పక్షపాతగా చూపకపోతే పంక్తిమతసంధించే ఆ ప్రాంతంలో ఉద్రిక్తతను తొలగించి శాంతిని పెంపొందించటం అవసరమని ఆయన అన్నారు.

భద్రతామండల అధ్యక్షుడు సంప్రతింపుల అభిప్రాయాన్ని ప్రపంచానికలంగనివ్వరాదనీ, అవసరమైతే మండలికన్న అధికారాన్ని కులభిగా చలాయించవచ్చునని అయితే ఈ విషయంలో అలాంటి అవసరం లేదనీ, అందువల్ల ఉభయపక్షాలనూ అభ్యర్థించాలనీ ఆయన సూచించారు.

అధ్యక్షుడు బెర్డ్ (ఫ్రాన్సు) ప్రసంగిస్తూ ఈనాడిక మాట్లాడటానికి ప్రతినిధి బృందమూ ముందుకు రాలేదనీ, లేదు సుధ్యాన్నాం ప్రసంగించటానికి ఒక ప్రతినిధి బృందం అభ్యర్థించిందనీ, అందువల్ల అప్పటివరకూ సమావేశాన్ని వాయిదా వేస్తున్నామనీ అన్నారు.

అంతట భారత ప్రతినిధి శ్రీకృష్ణ మీనన్ తీర్మానం కలిగించుకొని తొలి తీర్మానం కలిగించుకోవటం సక్రమమా కాదో తెలియదనీ, సమస్యపై మండలి సుదీర్ఘ చర్చ జరిపిందనీ నేటిరాత్రికానీ లేక రేపుఉదయంకానీ ఎందుకు తిరిగి సమావేశం కారాదనీ ప్రశ్నించారు.

అంతట అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్‌సన్ ప్రకటన చేయదలచినదేమ తమ ప్రతినిధి బృందదేనీ, రేపుమధ్యాహ్నంవరకు ఆ ప్రకటనచేయటం సాధ్యపడదనీ వెల్లడించారు.

అంతట అధ్యక్షుడు 'అందు కధ్యం తరంలేదు' అంటూ సమావేశాన్ని మర్నాటి పాయంత్రం 3 గంటలకు (అమెరికా కాలమానం) వరకూ వాయిదా వేశారు.

క్రిందటిసారు జరిగిన మండలి సమావేశంలో ప్రసంగించిన ఐర్లాండు ప్రతినిధి శ్రీ ఫ్రెడరిక్ హెచ్. బోలాండ్ శాంతియుత పరిష్కారంకొరకు భారత్ పాకిస్తాన్‌లు ముఖాముఖి సంప్రతింపులు జరుపవలని అభ్యర్థించారు. ఉభయదేశాలమధ్య ఈనాడీ ఒప్పందం జరిగినా ఆ ఒప్పందం 1948, 49 లలో జరిగిన తీర్మానాల తరువాత సంభవించిన వాస్తవిక పరిణామాలను గణనలోకి తీసుకోవాలని, అయితే ఆ తీర్మానాలు రద్దయినట్లు భావించరాదనీ, శాంతియుత పరిష్కారాన్వేషణలో ఆ తీర్మానాలలోని ప్రధాన సూత్రాలను జ్ఞప్తియందుంచుకోవాలని ఆయన అన్నారు. ఉభయప్రభుత్వాల అంగీకార సమకాలాలు లేకుండా కాశ్మీర్ విషయంలో ఏ నిర్ణయాన్నిగానీ, లేక శాంతియుత పరిష్కారానికి ఏ చర్యనుగానీ మండలి విధించటానికి వీలులేదని ఆయన అన్నారు. అందువల్ల మండలి చేయగలినదీ, చేయవలసినదీ అల్లా ఉభయపక్షాలనూ ముఖాముఖిగా కానీ, లేక వారిచ్ఛపడితే ఇతరుల తోడ్పాటుతో కానీ సంప్రతింపులకు పూనుకోవలసిందని, తద్వారా ఉభయులకూ ఆమోదయోగ్యమైన ప్రధాన విషయాలను పునర్నిర్ణయించవలసిందనీ కోరటంమాత్రమే అనీ; తీర్పునిర్ణయం పరిష్కారంవైపు పురోగమించటాని కత్యవసరమనీ ఆయన అన్నారు.

శాసన పరిషత్ ఎన్నికలు

ఓటరుకు పి. సి. సి. అధ్యక్షుని అభినందన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల నియోజకవర్గములనుండి శాసన పరిషత్‌కు జరిగిన ఎన్నికలలో ఏ ఒకటో రెండో తప్ప అన్ని స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నుకొన్నందుకు ఆయా నియోజకవర్గ పిటర్లకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొట్టె బాటి బ్రహ్మయ్య అభినందించారు.

ఈ ఎన్నికలలో కొన్ని చోట కాంగ్రెసువారు లైన వారు అధికార కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకముగా పనిచేశారనే ఆరోపణలు తమకు వచ్చాయనీ బాటిని సమగ్రవిచారణచేసి క్రమశిక్షణను పుల్లంఘించిన వారిపై తగు చర్య తీసుకుంటామనీ శ్రీ బ్రహ్మయ్య వెల్లడించారు.

కాదో తెలియదనీ, సమస్యపై మండలి సుదీర్ఘ చర్చ జరిపిందనీ నేటిరాత్రికానీ లేక రేపుఉదయంకానీ ఎందుకు తిరిగి సమావేశం కారాదనీ ప్రశ్నించారు.

అంతట అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్‌సన్ ప్రకటన చేయదలచినదేమ తమ ప్రతినిధి బృందదేనీ, రేపుమధ్యాహ్నంవరకు ఆ ప్రకటనచేయటం సాధ్యపడదనీ వెల్లడించారు.

అంతట అధ్యక్షుడు 'అందు కధ్యం తరంలేదు' అంటూ సమావేశాన్ని మర్నాటి పాయంత్రం 3 గంటలకు (అమెరికా కాలమానం) వరకూ వాయిదా వేశారు.

క్రిందటిసారు జరిగిన మండలి సమావేశంలో ప్రసంగించిన ఐర్లాండు ప్రతినిధి శ్రీ ఫ్రెడరిక్ హెచ్. బోలాండ్ శాంతియుత పరిష్కారంకొరకు భారత్ పాకిస్తాన్‌లు ముఖాముఖి సంప్రతింపులు జరుపవలని అభ్యర్థించారు. ఉభయదేశాలమధ్య ఈనాడీ ఒప్పందం జరిగినా ఆ ఒప్పందం 1948, 49 లలో జరిగిన తీర్మానాల తరువాత సంభవించిన వాస్తవిక పరిణామాలను గణనలోకి తీసుకోవాలని, అయితే ఆ తీర్మానాలు రద్దయినట్లు భావించరాదనీ, శాంతియుత పరిష్కారాన్వేషణలో ఆ తీర్మానాలలోని ప్రధాన సూత్రాలను జ్ఞప్తియందుంచుకోవాలని ఆయన అన్నారు. ఉభయప్రభుత్వాల అంగీకార సమకాలాలు లేకుండా కాశ్మీర్ విషయంలో ఏ నిర్ణయాన్నిగానీ, లేక శాంతియుత పరిష్కారానికి ఏ చర్యనుగానీ మండలి విధించటానికి వీలులేదని ఆయన అన్నారు. అందువల్ల మండలి చేయగలినదీ, చేయవలసినదీ అల్లా ఉభయపక్షాలనూ ముఖాముఖిగా కానీ, లేక వారిచ్ఛపడితే ఇతరుల తోడ్పాటుతో కానీ సంప్రతింపులకు పూనుకోవలసిందని, తద్వారా ఉభయులకూ ఆమోదయోగ్యమైన ప్రధాన విషయాలను పునర్నిర్ణయించవలసిందనీ కోరటంమాత్రమే అనీ; తీర్పునిర్ణయం పరిష్కారంవైపు పురోగమించటాని కత్యవసరమనీ ఆయన అన్నారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాలు:

అధ్యాపకులకు జీతా లివ్వలేని కళాశాలలు ప్రభుత్వ స్వాధీనం

యోచించనున్నట్లు మంత్రి వెలడి; వైవాకలో సహకార వ్యవసాయ కేంద్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 20: విశ్వవిద్యాలయాల విరాళాలసంఘం నిర్ణయించిన స్కేళ్ళప్రకారం తమవాటా జీతాలమొత్తం చెల్లించలేని ఎయిడెడ్ కళాశాలలను స్వాధీనం చేసుకునేవిషయం ఆలోచించనున్నట్లు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ అంజిరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ, విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం సూచించిన వేతనాల స్కేళ్ళను కళాశాలల్లోని అధ్యాపకులకు కూడా వర్తింపచేస్తామని మాజీ విద్యామంత్రి కిందటి బడ్జెట్ సమావేశంలో చేసిన ప్రకటన నంగతి ప్రభుత్వానికి తెలుసునని, అ విధంగానే 1961 మార్చి నుంచి ప్రభుత్వ ప్రభుత్వేతర కళాశాలల అధ్యాపకులకు ఆ జీతాలస్కేళ్లు వర్తింపచేయవలసిందిగా నిర్ణయించి, ఉత్తర్వులు జారీచేశామని తెలియజేశారు.

వైవాకలో సహకార వ్యవసాయక్షేత్రం

ఆర్థికమంత్రి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ కృష్ణాజిల్లాలోని వైవాక గ్రామంలో సహకార వ్యవసాయసంఘాన్ని నెలకొల్పడానికి 150 ఎకరాల క్షేత్రాన్ని కేటాయించినట్లు తెలియజేశారు.

శ్రీ చేమయ్య ప్రశ్నకు వైద్యశాఖా మంత్రి శ్రీ శివరావు ప్రసాద్ జవాబిస్తూ, నెల్లూరుజిల్లా పంగం గ్రామంలో ఖర్చులు భరించడానికి స్థానికసంస్థ అంగీకరించినట్లయితే, జూన్-నవిత్ డెత్ గ్రామ అభివృద్ధిని ప్రారంభించాలనీ, ఈ ఒప్పందాలు అంతర్జాతీయ తీరహక్కు కెందినవి కావటంవల్ల ఏదో ఒక పక్షానికి రాజ్యాంగంకానీ వీటిని సవరించజాలదనీ 1951,57 లలో మండలిలో ఆమోదించిన తీర్మానాలలో ఈ విషయం విదితమైందనీ ఆయన అన్నారు.

భారత్‌లోని కాశ్మీర్ ప్రాంతంలో జరిగిన ఎన్నికలు ఎంతో ఖర్చుతోనూ, ప్రజాస్వామ్యబద్ధంగానూ జరిగినా భారత్ పాకిస్తాన్‌లలో విలీనమయ్యే విషయంలో కాశ్మీర్ ప్రజలను ఉన్నపాళాన సంప్రతించటం జరుగలేదనీ, అందువల్ల అలాంటి ఎన్నికలను విలీనం విషయంలో జనవాక్య సేకరణగా పరిగణించటానికి వీలులేదని ఆయన అన్నారు.

1948, 49 తీర్మానాలను అమలు జరుపలేదని ఉభయపక్షాలూ పరస్పరం నిందించుకున్నాయనీ, సమస్యలు విపరీతాస్పదంగా, విభిన్న వివరణలతో ఉన్నందువల్ల ఎవరిబాధ్యత ఎంతవరకూ అని నిర్ణయించటం చాల కష్టమనీ, ఏమైనా ఈ రెండు తీర్మానాలకూ ఇప్పటికీ విలువఉందనీ, వాటిని మన్నించాలనీ ఆయన అన్నారు.

కాశ్మీర్‌లోని ప్రస్తుత పరిస్థితికి సంబంధించి ఇతర విషయాలతోబాటు న్యాయశాస్త్ర ప్రాతిపదికకూడ ఉందనీ, ఇది తాత్కాలికమనీ, ఇందువల్ల సాయుధ సంఘర్షణ తప్పిపోయిందనీ ఆయన అన్నారు.

1948, 49 తీర్మానాలు అమలు జరుగక పోవటానికి అసలుకారణం ఏదైనా కావచ్చునని, అయితే ఆవాటినుండి 14 సంవత్సరాలు గడిచిపోయాయనీ, ఈ కాలంలో అనేక సంఘటనలు జరిగాయనీ, అందువల్ల ఆనాటి పరిస్థితులు మారిపోయాయనీ కూడ ఆయన అభిప్రాయపడ్డారు.

అందువల్ల మండలి తీర్మానాలలోని ప్రధాన సిద్ధాంతాలను తిరస్కరించకుండా కొత్త పరిస్థితులను కూడ గణనలోకి తీసుకొని పరిష్కార సాధనకు కొత్తగా ప్రయత్నాలు చేయాలని ఆయన సూచించారు.

పరిస్థితులు ఈ విధంగా ఉన్నందున కాశ్మీర్ సమస్యను ఉభయపక్షాలవారూ ముఖాముఖి సంప్రతింపుల ద్వారానే చర్చించటం మంచిదని తమ ప్రతినిధి బృంద అభిప్రాయపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

ఉభయదేశాల రాజనీతిజ్ఞుల దూరదృష్టి, విజ్ఞానంవల్ల పరిష్కారానికి అడ్డంకులు తొలగిపోగలవనీ, ఉభయ ప్రజలకు శ్రేయోదాయకమైన విధంగా ఒక పరిష్కారాన్ని సాధించబడగలదనీ ఆయన ఆశించారు.

ఇటలీ ప్రతినిధి శ్రీ జెనియల్ స్కిన్‌టజర్ ప్రసంగిస్తూ ప్రస్తుతం కాశ్మీర్ సమస్య నెదుర్కొంటున్న ఇబ్బందుల నుండి బయటపడాలంటే ఉభయపక్షాల ముఖాముఖి సంప్రతింపులే గత్యంతరమనీ, పైనుండి పరిష్కారాన్ని విధించటానికి వీలులేదనీ, పరిష్కారం ఉభయపక్షాల ఇచ్ఛద్వారానే సాధ్యమనీ అన్నారు. ఓర్పుతో నిగ్రహంతో ఉండటం చాల ముఖ్యమనీ, వాతావరణాన్ని రెచ్చగొట్టకుండా ప్రశాంతి పరచటానికి ఉభయ ప్రభుత్వాలూ విజ్ఞతతో విదితుణతో వ్యవహరించాలనీ ఆయన అన్నారు.

శాంతి భద్రతలకు ప్రమాదం ఏర్పడిందనే కారణంగా సమస్యను అత్యవసరంగా పరిశీలించటానికి సమావేశం ఏర్పాటుచేయబడిందనీ, ఆ ప్రమాదం పూర్తిగా అంతరించకపోయినా ఈనాడంత పెద్ద ప్రమాదపరిస్థితి ఏమీలేదని అందువల్ల భయాందోళనలను విడనాడి మండలి ఈ సమస్యను పరిశీలించవచ్చునని ఆయన అన్నారు. గత తీర్మానాలు అమలుజరుగటానికి రూపొందించినపద్ధతి పరిష్కారానికి దోహదంకున్నదనీ, అయినా సమస్యా పరిష్కారానికి ప్రయత్నిచటంమండలిబాధ్యతఅనీఆయనఅన్నారు. నిష్పక్షపాతగా చూపకపోతే పంక్తిమతసంధించే ఆ ప్రాంతంలో ఉద్రిక్తతను తొలగించి శాంతిని పెంపొందించటం అవసరమని ఆయన అన్నారు.

భద్రతామండల అధ్యక్షుడు సంప్రతింపుల అభిప్రాయాన్ని ప్రపంచానికలంగనివ్వరాదనీ, అవసరమైతే మండలికన్న అధికారాన్ని కులభిగా చలాయించవచ్చునని అయితే ఈనాడీ విషయంలో అలాంటి అవసరం లేదనీ, అందువల్ల ఉభయపక్షాలనూ అభ్యర్థించాలనీ ఆయన సూచించారు.

అధ్యక్షుడు బెర్డ్ (ఫ్రాన్సు) ప్రసంగిస్తూ ఈనాడిక మాట్లాడటానికి ప్రతినిధి బృందమూ ముందుకు రాలేదనీ, లేదు సుధ్యాన్నాం ప్రసంగించటానికి ఒక ప్రతినిధి బృందం అభ్యర్థించిందనీ, అందువల్ల అప్పటివరకూ సమావేశాన్ని వాయిదా వేస్తున్నామనీ అన్నారు.

అంతట భారత ప్రతినిధి శ్రీకృష్ణ మీనన్ తీర్మానం కలిగించుకొని తొలి తీర్మానం కలిగించుకోవటం సక్రమమా కాదో తెలియదనీ, సమస్యపై మండలి సుదీర్ఘ చర్చ జరిపిందనీ నేటిరాత్రికానీ లేక రేపుఉదయంకానీ ఎందుకు తిరిగి సమావేశం కారాదనీ ప్రశ్నించారు.

అంతట అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్‌సన్ ప్రకటన చేయదలచినదేమ తమ ప్రతినిధి బృందదేనీ, రేపుమధ్యాహ్నంవరకు ఆ ప్రకటనచేయటం సాధ్యపడదనీ వెల్లడించారు.

అంతట అధ్యక్షుడు 'అందు కధ్యం తరంలేదు' అంటూ సమావేశాన్ని మర్నాటి పాయంత్రం 3 గంటలకు (అమెరికా కాలమానం) వరకూ వాయిదా వేశారు.

క్రిందటిసారు జరిగిన మండలి సమావేశంలో ప్రసంగించిన ఐర్లాండు ప్రతినిధి శ్రీ ఫ్రెడరిక్ హెచ్. బోలాండ్ శాంతియుత పరిష్కారంకొరకు భారత్ పాకిస్తాన్‌లు ముఖాముఖి సంప్రతింపులు జరుపవలని అభ్యర్థించారు. ఉభయదేశాలమధ్య ఈనాడీ ఒప్పందం జరిగినా ఆ ఒప్పందం 1948, 49 లలో జరిగిన తీర్మానాల తరువాత సంభవించిన వాస్తవిక పరిణామాలను గణనలోకి తీసుకోవాలని, అయితే ఆ తీర్మానాలు రద్దయినట్లు భావించరాదనీ, శాంతియుత పరిష్కారాన్వేషణలో ఆ తీర్మానాలలోని ప్రధాన సూత్రాలను జ్ఞప్తియందుంచుకోవాలని ఆయన అన్నారు. ఉభయప్రభుత్వాల అంగీకార సమకాలాలు లేకుండా కాశ్మీర్ విషయంలో ఏ నిర్ణయాన్నిగానీ, లేక శాంతియుత పరిష్కారానికి ఏ చర్యనుగానీ మండలి విధించటానికి వీలులేదని ఆయన అన్నారు. అందువల్ల మండలి చేయగలినదీ, చేయవలసినదీ అల్లా ఉభయపక్షాలనూ ముఖాముఖిగా కానీ, లేక వారిచ్ఛపడితే ఇతరుల తోడ్పాటుతో కానీ సంప్రతింపులకు పూనుకోవలసిందని, తద్వారా ఉభయులకూ ఆమోదయోగ్యమైన ప్రధాన విషయాలను పునర్నిర్ణయించవలసిందనీ కోరటంమాత్రమే అనీ; తీర్పునిర్ణయం పరిష్కారంవైపు పురోగమించటాని కత్యవసరమనీ ఆయన అన్నారు.

నేటి ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, జూన్ 21: శ్రీ కొట్టూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. నువ్వులియ్యం	63/80
2. దొడ్డులియ్యం	49/53
3. అక్కుర్లులియ్యం	55.00/58.00
4. నంబరు 19 లియ్యం	52/57
5. గొట్టిలియ్యం	45/46 00
6. నం. 24 లియ్యం	66/67
7. ఎన్. ఇ. కే. లియ్యం	64/65
8. కుసుమ లియ్యం	60/61
9. ఇ. 12 లియ్యం	64.00
10. ఛిల్లి శోగాలు లియ్యం	61.00
11. తెల్ల జొన్నలు	47/49
12. తాప్తి జొన్నలు	38/41 00
13. పచ్చ జొన్నలు	37/40
14. పసుపు	150/158
15. కందులు	49/54
16. ఎర్ర కందులు	45/49
17. పెసలు	48/52
18. మినుములు	75/81
19. అలసలు	
20. తవగలు	45/46
21. ఉలవలు	28.87/29
22. బెల్లము	47.50/55
23. మిర్చి	110/190
24. చింతపండు	70/92
25. ఉల్లిగడ్డ	15/18
26. గోధుమలు	58/70
27. ఎర్ర గోధుమలు	46/48.00
28. కుక్క గోధుమలు	59/60
29. కుసుమలు	55/57
30. నువ్వులు	120/135
31. ఇలాతి పలుకు చిన్నవి	74/79
32. ఇలాతి పప్పు పెద్దది	103/104
33. ఆముదాలు	58/60
34. పత్తి గింజలు	36.50/39
35. మామిడి	18.00
36. పెద్ద కందిపప్పు	69/70
37. చిన్న కందిపప్పు	63/64
38. పెసరపప్పు	105/110
39. శనగ పప్పు	67/71
40. సీమ శనగ పప్పు	51/55
41. మినపప్పు	60/62
42. అంక పప్పు	44/48
43. ధనియాలు	58/67
44. ఇలాతికాయ	

బంగారు మార్కెట్

హైదరాబాద్, జూన్ 21: నముద్రాల రాములుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, పిన్ నంబరు

గంటల పంచాంగం

శ్రీ శుభకృన్నామ సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి
1962 సం॥ జూన్ 22 శుక్రవారం
శు॥ పంచమి రా. 10-49; ధనిష్ఠ రా. 9-28; వర్జ్యం తె. 4-14 ల
బ॥ షష్ఠి జూన్ 23 శనివారం
ఈ॥ షష్ఠి రా. 8-35; శతభిషం రా. 8-2; శేష వర్జ్యం 5-44 శు; దుర్ముహూర్తం రా. 2-2 ల 3-32 శు.

ఆంధ్రపత్రిక

ఒకరుచేయని యొనరింపని
ప్రకటన యప్రియము తన మనంబున కగు జాడ్యంబు నని పేయుటనికి
పరకాయజము పరమధర్మపథముల్ తెల్లన్. (మహాభారతము)

శ్రీ శుభకృన్నామ సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి
శుక్రవార ౬

కాశ్మీర్

కాశ్మీర్ పై భద్రతా మండలిలో జరుగుతున్న చర్చతో వచ్చిన తిప్పలేమిటంటే అక్కడ కొన్ని రాజ్యాలు అసలు సమస్యను గాలికి వదిలివేసి, తమ స్వార్థాన్ని, తమ మిత్రుల స్వార్థాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహరిస్తున్నాయి. అందువల్ల ఈ సమస్య పరిష్కారం కాకపోగా, జటిలం కూడా అవుతున్నది. ముఖ్యంగా బ్రిటన్ అమెరికాలు పాకిస్తాన్‌ను తృప్తి పరచడం కోసం కాశ్మీర్ సమస్య చరిత్రను, ఆ సమస్యలో ఈ పదిపదిహేనుపండ్లలో వచ్చిన పరిణామాలను కూడా విస్తరిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని, అన్యాయధర్మాన్ని గురించి ఎక్కువగా కబుర్లు చెప్పే ఈ రాజ్యాల ఎత్తులు కమ్యూనిస్టు రాజ్యాలు గల్గిన మండలిలో సభ్యత్వం గల్గిన చిల్లర రాజ్యాలు మండలిలో విషయం ఏమిటో అర్థం అవకుండా మాట్లాడుతున్నాయి. అయితే ఇటు పాకిస్తాన్‌కు ఇటు సమస్యపరిష్కారానికి కూడా అన్ని రకాలా కావలసిన పాశ్చాత్య దేశాలు మాత్రం అసలు బయటపడ్డం తెలిసికూడా కర్రు గాలిలోకి ఆడిస్తూ వ్యవహరిస్తున్నాయి. అందువల్ల ఈ పని మరింత నిజంగా ఆశ్చర్యం కల్గిస్తుంది.

ఎవరు? అంతేగాక ఈ సందర్భంలో కొన్ని రాజ్యాలు సమస్యకు సంబంధించిన అనేక విషయాలను - మనకు జరిగిన వాటిని - మరచిపోతున్నాయి. కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణను నిలదీయడం ఈ రాజ్యాలు ప్రస్తావించడంలేదు. చైనాతో నేస్తం అయినందుకు పాకిస్తాన్ చేస్తున్న విషయాలను గురించి స్పష్టం గా మాట్లాడడంలేదు. కాని భారతదేశం ఏ పని చేసినా దానిని తప్పులు చేసి, ఆ పని ఆపివేస్తున్నది కాబట్టి మేము ఏమి చేస్తామో చూసు అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నాయి. ఇది అల్ప సంఖ్యాలు నడవవలసిన పద్ధతి కాదు. ఆ రాజ్యాలు నడవవలసిన పద్ధతి ఏమిటో ఆ రాజ్యాలు గుర్తించి నడవడం లేదు.

తరిగి భారత రూపం తప్పితే, ఇప్పుడు భద్రతా మండలిలో ఉన్న పరిస్థితి ఉపయోగించుకుని వ్యవహరిస్తున్నాయి. ఆ రాజ్యాలు తక్కువ అయిన కారణాలతో ఈ అగ్రరాజ్యాలు నిస్సహాయస్థితిలో పడిపోవడానికి అమెరికాకే పోతున్నది. పూర్వం అడెన్‌పై మీద భారతదేశానికి [illegible] సహాయం వస్తే దానిని రు 1181 వీటో చేయడం అంటూ ప్రభుత్వ. అందుకు పాశ్చాత్య రు. 140.

"ఆ పైలు అటు రష్యాను ఇటు లయానికి కేశాన్ని కూడా విమర్శిం అంటూ ఏ తిరిగింది. కాని చెసుకుంటు ఆ పరిస్థితిలో కొంచెం తేడా వచ్చింది. భద్రతా మండలిలో శాశ్వతులు కాని సభ్యులలో చాలామంది పాకిస్తాన్ ఎత్తులను, అందుకు బ్రిటన్ అమెరికాల మద్దతును నహిస్తున్న జాడ కన్పించడంలేదు. మండలిలో ఐర్లాండు, రుమేనియా, అరబ్ రిపబ్లిక్, వెనిజులా, చిలీ ప్రతినిధుల ప్రసంగాలే ఇందుకు సాక్ష్యం.

ఈ చిన్న రాజ్యాలలో ఒక్క ఘనా మాత్రమే "ఉలిపికట్టె"గా వ్యవహరించింది. కాశ్మీర్ విషయంలో ముఖాముఖ సమాలోచనలే సవ్యమైన మార్గమని తక్కిన చిన్న రాజ్యాలు భావిస్తే, ఘనా మధ్యవర్తిత్వం కూడా ఆలోచించదగిందే నని అంటున్నది; ఇందుకు కారణం వుంది. కాశ్మీర్‌ను గురించి ఈ ఏడాది చర్చలు ప్రారంభమైనప్పుడు పాక్ ప్రతినిధి సర్ జఫ్రుల్లా ఒక ఎత్తు ఎత్తారు. ఒక ఆఫ్రికా రాజ్యం మధ్యవర్తిత్వం వహించి, ఈ సమస్యకు పరిష్కారమార్గాన్ని వెతకడం బాగుంటుందన్నదే ఆ సూచన సారాంశం. బహుశా ఘనా తాను మధ్యవర్తిత్వం వహించగల రాజ్యం అని అనుకొనివుంటుంది. లేకపోతే, ఈ విషయాన్ని గురించి ఇంతటి ఆసక్తి ఆ దేశానికి అనవసరం. ఎందుచేతనంటే కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వానికి తావులేదని భారతదేశం అంటూవుంటే ఇక దానికి ఈ చర్చలలో స్థానమెక్కడ? ఈ సమస్యలో ఇరువర్గాలకు ఆమోదనీయంగా వుండే మార్గాన్ని గురించికదా అంతా ఆలోచించవలసింది? అట్లా చేయనిపక్షంలో అది పక్షపాతం క్రిందకు వస్తుంది.

ఇందువల్ల కాశ్మీర్ సమస్యలో వచ్చే పెద్ద మార్పేమీ వుండదు. అటు పాశ్చాత్య రాజ్యాలు, ఇటు ఘనావంటి రాజ్యాలు ఏదో అభిప్రాయం పట్టుకుని పని చేసినంత మాత్రం చేత, కాశ్మీర్ సమస్యకు సంబంధించిన పరిస్థితులు వున్నవి వున్నట్లు మారిపోవడం జరగదు. అందువల్ల, ఆయా రాజ్యాలు కాశ్మీర్ సమస్యను విషయంలో వర్తమాన పరిస్థితులు ఏమిటి, ఆ పరిస్థితులలో ఈ సమస్యను పరిష్కరించడం ఎట్లా అనే ఆలోచించాలిగాని, మనస్సులకు మూతవేసుకుని వ్యవహరించకూడదు; అందువల్ల ఈ సమస్య పరిష్కారంకాదు సరికదా ఈ సమస్యగూర్చి ఎవరు ఎట్టి పనికి మాలిన తీర్మానాన్ని తెచ్చినా ఆ తీర్మానంవచ్చే ఎత్తు కనబడకకొన్ని రాజ్యాలు X గ్గోలు చెందుతున్నాయి. అది ఒకటి రష్యా వీటో కారణంవల్ల రెండు మండలిలోని ఇతర చిన్న రాజ్యాలు బలపరచక పోవడం వల్ల సఫలంకాదు.

ఈ కారణంచేత ఆయా రాజ్యాలకు ఈ సమస్యను భారత పాకిస్తాన్‌ల ముఖాముఖ సమాలోచనలకు వదలడమే యోగ్యమై తోస్తున్నది. ఈ మార్గంతప్ప ఇంకో ఏ మార్గాన్ని ఆలోచించినా అది బలవంతపు మార్గమే అవుతుంది. బలవంతపు మార్గాలను భారతదేశం అంగీకరించిన జాడ ఈ 15 సంవత్సరాల కాశ్మీర్ సమస్య చరిత్రలో ఎక్కడా కన్పించదు.

తెలుగు పండితుల ట్రైనింగ్ పరీక్ష ఫలితాలు

మేలలో జరిగిన తెలుగు పండితుల ట్రైనింగ్ పరీక్షలు ఈ విషయ విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ప్ర. శ్రేణి: 11 28 30.
ద్వి. శ్రేణి: 5 13 14 32 34.
తృ. శ్రేణి: 1 టు 4 6 టు 10, 12 15 టు 22 24 టు 29 31 38 35 37 38.



రాష్ట్రంలో క్షామ ప్రాంతాల అభివృద్ధికి ప్రయోగాత్మక పథకం

కేటాయింపుల వివరాలు: కేంద్ర అనుమతికి నిరీక్షిస్తున్నామని మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 21:

ఆంధ్రప్రదేశ్‌లోని త్రీవ్రక్షామానికి గురవుతున్న ప్రాంతాల అభివృద్ధికై రూపొందించిన ప్రయోగాత్మక పథకం (పైలెట్ ప్లాను)ను రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఆమోదానికై పంపిందని ప్రణాళికల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూ) ప్రశ్నకు సమాధానంగా, మంత్రి పైలట్ ప్లాను ముఖ్యాంశాలను వివరించే నోట్సును సభికులకు అందించారు.

ఈ పైలట్ పథకం రాష్ట్రంలోని క్రింది 12 తాలూకాలలో అమలు జరుపబడుతుంది.

తాలూకాలు, కోవెలకొండ (కర్నూలు జిల్లా), అంధోల్ (మెదక్ జిల్లా) మంతని (కరీంనగర్ జిల్లా), గద్వాల (మహబూబ్‌నగర్ జిల్లా), వికారాబాద్ (హైదరాబాదుజిల్లా), ద్రోణాచలం (కర్నూలుజిల్లా), రాయలోటి (కడప జిల్లా), ధర్మవరం, కల్యాణదుర్గము (అనంతపురంజిల్లా), వాయల్పాడు (చిత్తూరుజిల్లా), పాలి, (కృష్ణాజిల్లా).

ఈ పైలట్ పథకం క్రింద వివిధ విభాగాలక్రింద చేసిన కేటాయింపుల వివరాలు:

(1) మైనర్ ఇరిగేషన్: (అ) కమ్యూనిటి ఇరిగేషన్ బావుల త్రవ్వకాలు-రు 100 లక్షలు. (ఆ) మైనర్ ఇరిగేషన్ చెరువులు-రు 80 లక్షలు. (సి) కొత్త బావుల త్రవ్వకాలు-రు 116.02 లక్షలు. (డి) పంపుసెట్ల సప్లయి-రు 120 లక్షలు. (ఇ) డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ కేంద్రాల స్థాపన-రు 85.710 లక్షలు.

(2) భూసార పరిరక్షణ-రు 106.400 లక్షలు.

(3) కొత్తగా అడవులు అభివృద్ధి లోకి తేవడానికి రు 84.260 లక్షలు.

(4) పశుసంరక్షణ: (అ) పశుసంపద అభివృద్ధి: కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాల స్థాపన రు 2.100 లక్షలు; అభోతుల పంపిణీ-రు 8.058 లక్షలు; పశువైద్య కేంద్రాలు; మేలు జాతి పశువుల ఉత్పత్తికై పెంచే పశువులు-రు 0.416 లక్షలు; మిశ్రమ జాతి పశువుల ఉత్పత్తి కేంద్రము-రు 0.700 లక్షలు. (ఆ) గొర్రెల అభివృద్ధి: గొర్రెలు, ఉన్ని విస్తరణాలు-రు 3.600; పాలేళ్ళ పంపిణీ-రు 1.418 లక్షలు; (సి) కోళ్ళ అభివృద్ధి: పుంజుకోళ్ళ పంపకం-రు 3.720 లక్షలు; పట్నీడీలతో కోళ్ళపెంపకం కేంద్రాల స్థాపన-రు 0.798 లక్షలు; కోళ్ళఅభివృద్ధికి తీవ్రంగా కృషిచేసే కేంద్రాల స్థాపన-రు 0.900 లక్షలు; (డి) పశువైద్య సహాయవిస్తరణ: చిన్న పశువైద్య చికిత్సాలయాలు, గ్రామీణ ప్రాంతాలలో పశువుల ఆస్పత్రుల ఏర్పాటు-రు 5.600 లక్షలు;

(5) తెనుటిగల పెంపకం: తేనెపట్టుల పంపిణీ-రు 0.670 లక్షలు;

(6) వ్యవసాయాన్ని వివిధరూపాలలో జరుపడం; పండ్ల అభివృద్ధికి ఋణాలు రు 0.15 లక్షలు;

(7) పారిశ్రామికాభివృద్ధి, కార్మిక పరిశ్రమల స్థాపన-రు 107.12 లక్షలు;

(8) సహకార పంపులు అభివృద్ధి, అపరిమితమైన మిత్తాలకి బ్యాంకులు వహించే సహకార సంఘాలకు ఋణాలు-రు. 19.980 లక్షలు; సహకార సంస్థల పటిష్టీకరణనిధికి యిచ్చేవాటా-రు. 1.250 లక్షలు. మిత్తమాఫీ-రు. 807.710 లక్షలు.

ప్రణాళికలమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి యిలా చెప్పారు:

దక్షిణాది రాష్ట్రాలలో తీవ్రక్షామానికి గురయిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖవారు క్షామ బాధితుల సహాయచర్యగా ప్రణాళికా ముసాయిదాను తయారుచేశారు. ఎక్కువగా అప్పుడప్పుడు తీవ్రక్షామాలకు గురి అవుతున్న ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలు యీ ముసాయిదా ప్రణాళికలలో చేర్చబడినవి. ఈ మూడు రాష్ట్రాలలో క్షామపరిస్థితి ఎదుర్కొంటున్న ప్రాంతాల వైశాల్యము 97780 చదరపుమైళ్లు వుంటుందని, 227 లక్షలజనాభా వుంటుందని అంచనా. ఈ అంచనాల బట్టిమాచినా కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే క్షామప్రాంతి మెక్కువని, క్షామానికి గురవుతున్న ప్రాంతము 60 శాతమున్నదని, జనాభా 70 శాతమని తెలుస్తున్నది. వాస్తవానికి మైసూరులోను, మహారాష్ట్రలోను క్షామ పరిస్థితులకు లోనవుతున్న జనాభాకంటే మూడురెట్ల జనాభా క్షామానికి గురి అవుతున్నారు. మైసూరు, మహారాష్ట్రలలో రెండిలోని క్షామపీడిత జనాభా, ఆంధ్రప్రదేశ్‌లోని క్షామపీడిత జనాభాలో సగమే.

క్షామపీడిత ప్రజలకు సహాయంగా ప్రభుత్వం ఉచిత సహాయం చెయ్యటం; క్షామనివారణ చర్యలుగా రోడ్లు వేయించి, మరమ్మతు పనులు జరిపించి క్షామపీడిత పనులు చూపడం పరిపాటి. ఈ క్షామనివారణ చర్యలవల్ల క్షామపీడిత ప్రజల కష్టాలు కొంతవరకే తీరుతవి. కాని ఇలాంటి పనుల నిర్వహణకు తగినయంత్రాంగం లేనందున, ఈ పనులకై డబ్బు ఖర్చు చేయడంవల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా వుంటున్నందున యిలాంటి క్షామనివారణ చర్యలు వ్యర్థమని భావించబడుతోంది. అందుచేత క్షామ సమయంలో కూలీలుగా అమలు జరిపే తాత్కాలిక చర్యల పట్లకన్నా మరింత శాశ్వతమైన చర్యలపట్ల కేంద్ర ప్రభుత్వం సముఖత చూపుతున్నట్లు కనపడుతుంది.

ఈ క్షామ ప్రాంతాలలో చాలా కాలంపాటు వ్యవసాయ సమస్యలను తీర్చగలిగే శాశ్వతమైన పథకాలను ఏర్పాటుచేయడం ఈ పైలట్ పథకం ప్రధానలక్ష్యం. వ్యవసాయ సమస్యలను తీర్చగలిగే ఆ పథకాలు ఏర్పరచడానికి ముఖ్యమైన సాధనమార్గము. బావుల కట్టించడం, చిన్న చిన్న చెరువుల మరమ్మత్తు చేయించి, ఉపయోగంలో లేకుండేటట్లు చేసి, లిఫ్ట్ యిరిగేషన్ సౌకర్యాలను కల్పించడము అవసరమని భావించబడుతున్నది. ఇప్పుడు పైన చేర్కొన్న కార్యక్రమాలన్నీ యిందుకు తోడ్పడేవే.

మొదట ఈ పథకము ప్రయోగాత్మకంగా మూడేండ్ల పాటు అమలు జరుపడంతో అనుభవమొస్తుందని, ఆ తరువాత అన్ని రాష్ట్రాలలో దీర్ఘకాలికంగా అమలుజరిపే సమగ్రమైన పథకానికి ప్రాతిపదిక అవుతుందని భారత ప్రభుత్వం తెలియజేసింది. గనుక క్షామ ప్రాంతాలన్నిటి అవసరాలను అంచనా వేయడము అవసరమని తెలవారు. ప్రతి రాష్ట్రము తన ముఖ్యమైన సమస్యలను ఉజువుపరచే అంకెలతో పాటు తెలియజేయవలసిందిగా కూడా కేంద్రము సూచించింది.

రాష్ట్రప్రభుత్వంలోని వివిధ శాఖాధిపతుల ప్రతిపాదనల ప్రాతిపదికపైనూ అధికారులతో చర్చించిన తరువాత ఈ పైలట్ పథకం అనులు ఖర్చు రు 807.710 లక్షలని తుదిసారిగా నిర్ణయించి, కేంద్రప్రభుత్వ ఆమోదానికై పంపడమైనది.

పైలట్ పథకంలోని స్కీముల వివరాలు:

చిన్న నీటివనరుల: ఈ పద్దుక్రింద 415 లక్షల 2 వేల రూపాయలు ఈ ప్రయోగాత్మక పథకప్రాంతములలో ఖర్చుపెట్టాలని అంచనా. బావిబకటికి రు. 10 వేల చొప్పున వెయ్యి వ్యవసాయపు (పాగు) బావులు త్రవ్వించడానికి పంచాయతీరాజ్ కమిషనరీ గజారతున ఖర్చుకు రు. 100 లక్షలు కేటాయించారు. ఇలా త్రవ్వినబావులు అనంతపురం జిల్లాలోని క్షామప్రాంతాలలో బాగా వుపయోగపడుతున్నవని ఆ జిల్లాకలెక్టరు నివేదించారు. ఈ బావులు ప్రభుత్వం ఆధీనంలో వుండి ఆయకటు దారులకు వుపయోగపడుతుంటవి. కొన్ని ప్రాంతాలలో చిన్న నీటివనరుల కార్యక్రమాల నిర్వహించడాన్ని గురించిన పరిశీలన జరుపడానికి, కొన్ని కార్యక్రమాల జరుపడానికి మైదుకు ఇరిగేషన్‌చీఫ్ ఇంజనీరు రు. 80 లక్షలు కేటాయించారు. ఇందులో సగం యిప్పుడున్న పనర్ల పంరక్షణకు వుపయోగించబడుతుంది. మిగిలిన సగము మొత్తము అదనపు ఆయకట్టును సాగులోనికి తీసుకవచ్చే నిమిత్తము కొత్త కార్యక్రమాల నిర్వహించడానికి వుపయోగించబడుతుంది. 200 ఎకరాలలోపుగా వుండే ఆయకట్టుకు సంబంధించిన కార్యక్రమాలు జిల్లా పరిషత్తులకు అప్పగించబడతాయి. పిడుబుడి, కాఖవారు ఈ ఆయకట్టుకు పైబడినవాటికి సంబంధించిన కార్యక్రమాల మాత్రమే నిర్వహిస్తారు.

కొత్త బావుల సబ్సిడీల పథకం క్రింద 15 వేల బావులు త్రవ్వడానికి రివిన్యూ బోర్డుకు కేటాయించినటువంటి రు 116 లక్షల 2 వేల మొత్తాన్ని యీ రకం బావుల త్రవ్వకానికి వుపయోగిస్తారు. ఇందులో రు 112 లక్షల 50 వేలు సబ్సిడీలు యివ్వడానికి మిగిలిన రు 2 లక్షలు 50 వేలు అదనపు సిబ్బందిని, పరికరాలను వుపయోగించడానికు ఈ పథకంక్రింద కాని ఒకటింటికి 3 ఎకరాలచొప్పున మొత్తం 80 వేల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుందని భావించబడుతోంది.

క్షామ ప్రాంతంగా నిర్ణయించబడిన తాలూకాలలో తాలూకా ఒకటింటికి 1200 బావులు త్రవ్వుతారు. దేవరకొండ, వికారాబాద్ తాలూకాలలో మాత్రము 1500 బావులచొప్పున త్రవ్వుతారు. బావులు త్రవ్వటంతోపాటు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసి, లిఫ్ట్ యిరిగేషన్ సౌకర్యాలను కల్పించడము అవసరమని భావించబడుతున్నది. ఇప్పుడు పైన చేర్కొన్న తాలూకాలన్నిటికి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతూ వున్నది. ఈ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తిని విస్తరించవలసిన అవసరముంటే 10 శాతం లాభం చూచుకొని చార్జీలు వసూలుచేస్తారు.

క్షామప్రాంతాలుగా ప్రకటించబడిన తాలూకాలకు 3000 పంపుసెట్లు సప్లయి చేయాలని సంకల్పం. ఇందులో దేవరకొండ, వికారాబాద్ లకుమాత్రము 800 లేదా పంపుసెట్లు సప్లయి చేస్తారు. తక్కిన తాలూకాలకు తాలూకా ఒకటికి 240 చొప్పున సప్లయి చేస్తారు. ఇందుకు కేటాయించిన మొత్తం రు 120 లక్షలు. చిన్న నీటివనర్ల నిమిత్తము కేటాయించిన రు 315 లక్షల 2 వేలుగాక మరో రు 85 లక్షల 71 వేల బావుల త్రవ్వకపు యంత్రాలు, కార్మికుల పనులగోడే యంత్రాలు, తదితర పనుల నిమిత్తం వినియోగించడానికి కేటాయించారు. పిడిపోయంలో ఈమూడు ఎండ్ల కాలంలోను 900 బావులు త్రవ్వడానికి 1200 కొండబావులు తీయడానికి ఉపయోగిస్తారు.

జబల్‌పూర్, జూన్ 17: గత శుక్రవారంనాడు సాగర్ జిల్లాలోని బిలా గ్రామంలో పోలీసులతో జరిగిన సంఘర్షణలో ప్రఖ్యాత బందిపోటు దొంగ, గంగారాం అహీర్, మరి అనుచరులు ర్ గురు మరణించారని నేడిచట పోలీసులు ప్రకటించారు.

సిమెంటు ఫ్యాక్టరీలకు ప్రణాళికా సంఘం విముఖత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20: ప్రభుత్వ రంగములో సిమెంటు ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి ప్రణాళికా సంఘము ప్రాతికూల్యము కనబరచిందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

ప్రశ్నోత్తరాలసమయంలో ఒక సభ్యుడు ఈ విషయముగా చేసిన సూచనను ప్రస్తావించి ముఖ్యమంత్రి ఇట్లన్నారు. "జాగార్లమూడి సాగర్ ప్రాజెక్టుకు ఎన్నో టన్నుల సిమెంటు కావలసి వున్నందున ప్రభుత్వానువాళ్ళ, ఆ ప్రాజెక్టులో భాగముగా సిమెంటు ఫ్యాక్టరీ నిర్మించాలని తీసుకు ముందటనే కొన్ని సంవత్సరాలక్రిందట సూచించాము. కాని ప్రణాళికా సంఘము వారు అందుకు అంగీకరించలేదు. సిమెంటుపరిశ్రమ ప్రవేటురంగములోనే వుండాలనీ, ప్రభుత్వము ఈ పరిశ్రమను చేపట్టడము కాంధనీయము కాదనీ ప్రణాళికా సంఘం అభిప్రాయాన్ని వెలిబుచ్చింది."

శ్రీ ఎస్. నిజలింగప్ప లేవనెత్తిన ప్రశ్నకు సమాధానమిస్తూ 1961 డిసెంబరు 18 న గౌరవ సభ్యుడు నెల్లూరు జిల్లా, ఆత్మకూరు తాలూకా కొండిచర్లకోటపాలెం గ్రామంలో హరిజనులకు ఇళ్ళస్థలాలను ఇవ్వడము విషయమై పంపిన అభ్యర్థనను జిల్లా కలెక్టరుకు పంపినట్లు శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

విజయనగరం సమీపములో సిమెంటు నిర్మాణఫ్యాక్టరీ రైతులు జారీ అయిందనీ అయితే అక్కడ పని ఇంకా ప్రారంభము కావలసి వుందని శ్రీ శ్రీరామమూర్తి ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానము చెప్పారు.

మిగ్ విమానాలపై అమెరికా ఉద్దేశ్యాలు

ప్రధాని శ్రీ నెహ్రూకు ప్రొ. గాల్‌బ్రేత్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 20: భారతదేశంలో అమెరికన్ రాయబారి, ప్రొ. జె. కె. గాల్‌బ్రేత్ నేటిరాత్రి ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకుని వారితో సుమారు గంటసేపు సంభాషణలు జరిపారు.

జూన్ 18 న వాషింగ్టన్ నుండి ఢిల్లీకి తిరిగి వచ్చాక వారు ప్రధానిని కలుసుకోవటం ఇదే మొదటిసారి.

రష్యానుండి మిగ్ విమానాల కొనుగోలుకు, స్వంతంగా దేశంలో తయారు చేయడానికి భారతదేశం సంకల్పించి ప్రొ. గాల్‌బ్రేత్ ప్రధానికి అమెరికన్ ప్రభుత్వంయొక్క వుద్దేశాలను వెల్లడి చేసినట్లు భావిస్తున్నారు.

రాయబారి పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధాన మివ్వ నిరాకరించారు. కాని ఇటీవల అమెరికన్ అధ్యక్షుడు, శ్రీ కెన్నెడీ ప్రొ. గాల్‌బ్రేత్ మిగ్ విమానాల కొనుగోలు విషయమై తమ ప్రభుత్వ వుద్దేశాలను వెల్లడి చేస్తారని పత్రికా గోష్ఠిలో వెల్లడి చేశారు.

పోయినవారంనాడు రాయబారి వికె కాంగళాళ్‌కొర్డిదర్శి శ్రీ కె. దేవాయను కలుసుకున్నారు.

కర్నూలుజిల్లా ఆదవని తాలూకాడి శ్రీ శంకర్ పర్వత్ శ్రీ ఎ. యల్. నరసింహారావుపై నేటి సిటీ సివిల్ కోర్టు సెకండ్ అడిషనల్ చీఫ్‌జడ్జిగా పని చేస్తారు.

లేఖలు

సామాన్య రైతులపై గొడ్డలిపెట్టు

అయ్యా, భూమిశిస్తు సూటికి మూడు పాటు పెంచడం సామాన్యరైతులకు, కౌలుదారులకు, భూమి పెట్టుకొని వున్న వీదలకు, హరిజనులకు తీరనిష్టం. ఎన్నికల ప్రణాళికలో నుప్పట్టం చేయక భూమిశిస్తు రెట్టింపుచేయడం ప్రజాస్వామ్య విరుద్ధము. భూమిశిస్తు భూమి కలిగివున్న ప్రతి ఒక్కరికీ వర్తిస్తుంది. భూమి కలిగివున్నవారిలో అత్యధిక భాగం పదో పరో ఎకరాలకన్నా తక్కువ భూమిని కలిగినవారు, ఎకరా అర్ధ ఎకరాభూమి కలిగివున్న వ్యవసాయ కూలీలు, హరిజనులు వున్నారు. అంటే అత్యధికభాగం వీద వారుగా, ఆర్థిక ఇబ్బందులతో తగిన గృహవసతిగాని, బట్టగాని లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్న సామాన్య జనులు. ఈలాటివారికి ఎన్నికలముందు ఎన్నికల ప్రణాళికలో స్పష్టంగా భూమిశిస్తుకు సంబంధించి తాము యెంతగా పన్ను విధించ మన్నామో తెలుపక, గెలిచిన తర్వాత భూమిశిస్తును రెట్టింపు చేయడం న్యాయసమ్మతం కాజాలదు.

భూమిధర పెరిగిం దంటున్నారు. భూమిధర పెరిగితే అమ్మినపుడు లాభం గాని, భూములను ఉంచుకొని వ్యవసాయంచేసుకొంటున్నపుడు రైతు కేం లాభం? భూమిధర పెరిగినంతమాత్రాన ఉత్పత్తి పెరగదుగదా! కాబట్టి భూములను అమ్మకుండా వ్యవసాయం చేసుకొనే వాలకెవారికి భూమిధర పెరిగినంతమాత్రాన ఒరిగే దేమీలేదు.

పంటలధరలు పెరిగినవని మరొకవాదన. ధరల పెరుగుదల సాధారణంగా పన్ను విధించదలచినపుడు ప్రభుత్వం పంటల ధరలనేగాక రైతులు కొనే వస్తువులధరలు, కూలీట్లు, వ్యవసాయ పనిముట్టు, తదితరమైన ఉత్పత్తి ఖర్చులు పరిశీలించాలి. ఈ పరిశీలనద్వారా రైతు కోలుకొంటున్నాడా లేక దివాలా పోతున్నాడా అని తేల్చి కొనిగాని పన్నుతీర్పుకి పోకూడదు. కాని ప్రభుత్వము ఈలాటి పరిశీలన చేసినట్లు కనబడదు. నేడు అత్యధికంగావున్న సామాన్యరైతులు ఆర్థిక ఇబ్బందులతో సాగాటికి దిగజారిపోతున్నారు. అప్పుల పాలౌతున్నారు. దీనికి అనేక కారణాలున్నవి. ఆహారధాన్యాలధరలు ఒకస్థాయిలో వుండటంలేదు. ఉన్నట్లుండి ధరలు పడిపోవటం, ఉన్నట్లుండి పెరగడం స్థిరత్వంలేదు. ఉదాహరణకు వెల్లుల్లిధరలు ఒకసంవత్సరం వున్నట్లు మరొకసంవత్సరం వుండవు. ఈసారి వున్నట్లు రేపు వుంటుందని ధైర్యంతో నిక్కచ్చిగా ఎవ్వరూ చెప్పలేక పోతున్నారు. అదేవిధంగా గడచిన సంవత్సరపు మామిడికాయల ధరలకు ఈ సంవత్సరపు ధరలకు సంబంధమే లేదు. ఇలా ఎన్నో ఉదాహరణ లివ్వవచ్చు. ఈ విధంగావున్న అస్థిరమైన ధరల నాధారంగా స్థిరమైన పన్నులభారాన్ని మోపడం న్యాయమని ఎవరైనా చెప్పగలరా?

ఇక రైతులు పంటల ధరలకన్నా రైతులు కొనే వస్తువుల ధరలు మరీ విపరీతంగా పెరిగిపోయినవి. రైతులు కొనే బట్ట ఆహారవస్తువులు, పొగాకు, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు ఎరువులు, కిరసిన్, డీజిల్ ఆయిల్ - ఇలా సమస్త వస్తువుల ధరలు మిన్నుముట్టినవి. ధాన్యోత్పత్తి ఖర్చులు భరించరానంతగా పెరిగిపోతున్నవి. కూలీలు రేట్లు పెరగడమే గాక అసలు కూలీలే దొరకక సకాలంలో నాట్లు, కోతలు మొదలగు వ్యవసాయపనులు జరుగుటలేక ఎన్నో విధాలుగా నష్టాలకు గురౌతున్నారు.

ఇన్ని ఇబ్బందులకు లోనవుతూ భూదేవినే నమ్ముకొని కష్టించి సమస్త ప్రజలకు ఆహారవస్తువులను ఉత్పత్తి చేయు రైతు నేడు ప్రభుత్వానికి చెల్లిస్తున్నది ఒక్కభూమి శిస్తు మాత్రమే కాదు. దీనికి సంబంధించిన పెన్సులున్నవి. ఇవేకాక కేంద్రం వారు రాష్ట్రంవారు వేసే సేల్సు టాక్సులు, రవాణాసుంకములు, ప్రయాణసుంకములు, వినోదపు-పన్నులు ఇలా ఎన్నో పన్నులను తిమకు తెలియకనే రైతులు భరిస్తున్నారు. ప్రభుత్వం పనులు జరగాలంటే పన్నులు వేయాలను కొనేటట్టయితే ఎన్నో విధాలుగా పన్నులెల్లిస్తున్న సామాన్య రైతుల నుండిగాక ఇతర మార్గాలు అన్వేషించవలసివున్నది. దేశంలో పన్నులభారమే లేనివారు, వున్న పన్నులను కట్టకుండా తప్పించుకొంటున్నవారు ఎందరో వున్నారు. ప్రభుత్వంకూడా ఎంతో డబ్బును వృధాచేస్తున్నది. దీనిని అపగలిగితే ఇంతగా పన్నులు వేయవలసిన అవసరమే వచ్చేదికాదు. వీటన్నిటికి మించి పన్నులు వేయదలచితే స్తోమతి గలవారిపైన, భరించ శక్తివున్నవారిపైన వేయడం ధర్మం. అలాగాక ఇప్పుడే ఉన్నకొద్దులను కట్టుకోలేక అనేక మార్లు భూములను ప్రభుత్వంవారు పన్నులకొరకు జప్తులు చేస్తుంటే కూడా చేసేదిలేక అనేక కష్టనష్టాలకు లోనవుతూ ఆత్మహత్యలకు గురి అవుచున్నారు. అదేమనగా సామాన్యరైతులపై వున్న భూమిశిస్తును రెట్టింపుచేస్తే భూమిశిస్తు పెరగడంతోపాటు దానికి అనుబంధమై అనేక పెన్సులతో కలిసి భరించలేనంతగా పెరిగిపోగలవు. రైతులను నిరాశ నిస్పృహలు ఆవరించుకొని ఆఖరికి ధాన్యోత్పత్తే దెబ్బతినగలదనటంలో సందేహమేమీ లేదు.

కాబట్టి ఏ పీదలకైతే, ఏ సామాన్య రైతులకైతే సహాయం చేయాలని, అండగా వుండాలని గాంధీజీగారు స్వారాజ్య పోరాటం నడిపారో ఆ పీదలపైన, సామాన్య రైతులపైన మితిమీరిన పన్నులభారం వేయకుండా వీరి ఆర్థికస్థితిని బాగుపఱచేందుకు ఉన్న భూమిశిస్తును రెట్టింపుచేయక రద్దు చేయడం ప్రభుత్వ కనీసధర్మం.

(చిత్తూరు) —వి. వి. సిద్ధయ్య.

అధ్యక్షుడు పుట్టూరు తాలూకా యువజన సేవాసంఘం.)

* * *

గ

భారత సమస్యల ప్రత్యేకత: సమిష్టి విపణిదేశాల గుర్తింపు

మన ఎగుమతుల అభివృద్ధికై ప్రత్యేక ఒప్పందానికి ఆలోచన : లోక్‌సభలో శ్రీ దేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 21: భారత సమస్యల ప్రత్యేకత ప్రస్తుతము ఐరోపా సమిష్టి విపణి దేశాలలో గుర్తింపుకు వచ్చింది. భారత ఎగుమతుల అభివృద్ధికి అవకాశాలను మెరుగుపరచేందుకు భారత్‌తో ప్రత్యేకమైన ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకుగల అవకాశ విషయమై ఆదేశాలు ఆలోచిస్తున్నవని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీయుతులు జి. ఎల్. మంధారెడ్డి, అజిత్‌ప్రసాద్ జైన్, నాథ్ పాయ్ గార్లు తన దృష్టికి తెచ్చిన అంశాలకు సమాధానంగా శ్రీ దేశాయ్, బ్రిటన్ కామన్వెల్త్ శాఖమంత్రి శ్రీ డంకన్ శాండీస్‌తో తాను జరిపిన సంప్రదింపులపై ప్రకటనచేస్తూ యిలా చెప్పారు:

"ఐరోపా సమిష్టి విపణిలో చేరే విషయంలోను, కామన్వెల్త్ రాజ్యాల వాణిజ్య రితీలకు విషయంలోను, వచ్చే సెప్టంబరులో లండనులో జరిగే కామన్వెల్త్ ప్రధానుల సమావేశంకంటే ముందు, కామన్వెల్త్ దేశాల దృష్ట్యా తుది అభిప్రాయము కూడా లేదు. సమిష్టి విపణిలో బ్రిటన్ చేరక, కామన్వెల్త్ రాజ్యాల వాణిజ్య రితీలకు సంబంధించిన సమస్యలతో కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో చర్చింపబడవచ్చు.

లండన్ తిరిగి ఐరోపా దేశాల రాజధానులు పందార్చించే సందర్భములో, భారత్ తన ఎగుమతి వ్యాపారాభివృద్ధికి యిస్తున్న ప్రాధాన్యతను నేను స్వయంగా ఆయా ప్రభుత్వాలకు తెలియజేసాను. భారతి ఎగుమతి దిగుమతులమధ్య, ముఖ్యంగా ఐరోపా సమిష్టి విపణి దేశాలతో జరిగే ఎగుమతి, దిగుమతులమధ్యగల వ్యత్యాసాన్ని తగ్గించడానికి భారత్‌పై ప్రాధాన్యతనిస్తున్నది. బ్రస్సెల్స్‌లో శనివారం జరిగే మంత్రిమండలి సమావేశంలో భారత్‌కు అనుకూలంగా కొన్ని తీర్మానాలు జరుగవని. అయినా అన్ని ప్రధానాంశాలపై తుదినిర్ణయాలు వచ్చే నెలాఖరులో జరిగే సమావేశం వరకు జరుగరాదు.

ఐరోపా సమిష్టి విపణిదేశాలు అరిటికి భారత్ వాదాన్ని తెలియజేసేందుకై వెంటనే ఐరోపా పర్యటనకు బయలుదేరవలసిందిగా శ్రీ డంకన్ శాండీస్ సూచించారు. జూలై 1వ తేదీకంటే ముందుగా బయలుదేరజాలనని శ్రీ శాండీస్‌కు తెల్పాను. భారతప్రభుత్వము ప్రాధాన్య మిస్తున్న అంశాలను ఎగుమతిచేసే వస్తువులను ఆయనకు సూచించాను. అతిముఖ్యమైన ఈ సంప్రతింపులు జరుగుతుండగా భారతిప్రతిపాదనల వివరాలను బయటపెట్టడము మంచిదికాదని సభవారు విశ్వసిస్తారనుకుంటా. భారతి విజ్ఞప్తులలో పేర్కొన్న విషయాలు యీవరకే సభాముం దుంచబడినవి.

బ్రస్సెల్స్‌లో జరుగుతున్న సంప్రతింపులలోని తాజా పరిణామాలను భారత్ సమీక్షించి, భారత్ దృక్పథం దృష్ట్యా సమిష్టి విపణిలో చేరే విషయమై బ్రిటన్ ఎలా నడచుకోవాలి అనే విషయమై భారత్‌తో సంప్రతించడమే శ్రీ డంకన్ రాక వుద్దేశము."

పి. ఎల్. 480 ఒప్పందం తాలూకు డబ్బు వినియోగం

80% భారత్‌కు ఋణాలుగా ఇస్తున్నట్లు మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 21: అమెరికాతో చేసుకున్న పి. యల్. 480 వస్తువుల ఒప్పందాల ప్రకారం లభించినదానిలో 80 శాతం తిరిగి భారత్‌కు ఋణాలు, గ్రాంటులు రూపంలో ఇచ్చివేయబడవని తితిమా 20 శాతం అమెరికా ప్రభుత్వ వుపయోగం నిమిత్తం వున్నదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి నేడు లోక్‌సభలో చెల్లడించారు. కమ్యూనిస్టు సభ్యులు పదేపదే ప్రశ్నలు వేయగా శ్రీ దేశాయి సమాధానమిస్తూ అమెరికావారు అడబ్బు ఏంచేశారని అడగడం హాస్యాస్పదమని, అడేం చేయాలో వారే తేల్చుకోగలరని చెప్పారు. మొత్తం రు 1161.71 కోట్లలో అమెరికా ప్రభుత్వ వాడకానికి కేటాయించినది రు. 146.12 కోట్లని తెలిపారు.

"అమెరికా రాయబార కార్యాలయానికి భారత ప్రభుత్వం ఇచ్చేడబ్బు అంటూ ఏమీలేదు. ఆహార ధాన్యాలు, తెలితిర వ్యవసాయ సరుకులు దిగుమతి చేసుకుంటే, రూపాయలలో చెల్లింపు రిజర్వు బ్యాంకు ద్వారా అమెరికా ప్రభుత్వ ఖాతాకు అందుతుంది. 1962 మార్చి 31 నాటికి రు 602 కోట్లు లభించి వుండగా, అమెరికా ప్రభుత్వం ఉపయోగించుకో గలిగిన సొమ్ము రు. 91 కోట్లు."

"ఇందులో ఎంత వాడుకున్నదీ తెలిసేందుకు వీలులేదు. ఎందుకంటే అది విదేశీ రాయబార కార్యాలయం చేసుకునే ఖర్చు."

శ్రీ మాధుర్ ప్రశ్నకు సమాధానమిస్తూ అమెరికా ఖాతాకు కట్టివేయబడిన పాయలలో గనుక దానిని అమెరికాకు పంపవీలులేదని ఇక్కడే ఖర్చు చేసుకోవాలని చెప్పారు.

రాష్ట్రమంతటా ఒకే గ్రామాధికారి వ్యవస్థ

ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదనిమంత్రి వెల్లడి

హైదరాబాద్, జూన్ 21: ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఒక విధమైన గ్రామపరిపాలనా పద్ధతిని ప్రవేశపెట్టే విషయమై రాష్ట్రప్రభుత్వము ఆలోచిస్తున్నదని రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని గ్రామాధికార్ల వేతనాలలో ఏమైన అసమానతి వున్నదా? అని అడుగగా తెలంగాణాలోని గ్రామాధికార్లకు ఆంధ్రలోవలె క్రమబద్ధంగా జీతాలు చెల్లించబడలేదని, వాళ్లు వసూలుచేసే భూమిశిస్తు మొత్తాన్ని బట్టి ప్రతిఫలము ఒకప్పుడు ఎక్కువగాను, మరొక్కప్పుడు తక్కువగాను వస్తుంటుందని అలా ముట్టే ప్రతిఫలాలే వాళ్ల జీతాలని శ్రీ బి. పి. కొండయ్యకు మంత్రి సమాధానమిచ్చారు.

ప్రాంతీయసంఘం అధ్యక్షుని ఎన్నిక

జూన్ 24 న నిర్వహణకు శ్రీ రషీద్ నియామకం

హైదరాబాదు, జూన్ 21: ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయసంఘం ఈనెల 24 సాయంత్రం 4 గంటలకు సమావేశమయి అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటుంది. ఈ సమావేశానికి అధ్యక్షులై వహించడానికి తాత్కాలిక అధ్యక్షులుగా శాసనసభ్యులు శ్రీ ఎం. ఎ. రషీద్‌ను గవర్నరు నియమించారు.

కాంగ్రెసుపార్టీ తరఫున అధ్యక్షస్థానానికి శ్రీ టి. హయగ్రీవాచారి, ఉపాధ్యక్షస్థానానికి శ్రీ రంగారెడ్డి పోటీ చేస్తున్నారు.

కాంగ్రెసుపార్టీ 23 న సమావేశమయి ఉపసభాపతి పదవికి అభ్యర్థిని ఎన్నుకుంటారు.

ఉస్మానియా బి. టెక్. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 21 :— ఈ సంవత్సరం ఏప్రిల్‌లో జరిగిన బి. టెక్ 1 (సమన్వయం చేసిన కోర్సు) పరీక్షలో ఈ దిగువ విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

రోల్ నెంబర్లు: 2 టు 6 8 టు 11 15 16 18 20 21 23 24 26 టు 29 32 35 36 38 టు 40 44 45 46 49 51 టు 54.

ఈ దిగువ విద్యార్థులు వారి నెంబర్లకు ఎదురుగా పేర్కొన్న పత్రాలలో తప్పారు. అయితే పై గరకతీతచరపమ్ము కొని, తప్పిన ఈ పత్రాలలో ఉత్తీర్ణులు కానిచో పైతరగతి పరీక్షలకు కూర్చునే వీలులేదు.

18 ఫిజికల్ కెమిస్ట్రీ, ఫేజ్ 5.
28 ఫిజికల్ కెమిస్ట్రీ.
31 ఇనార్గానిక్ కెమిస్ట్రీ ఫేజ్ 5.
48 మాథమాటిక్స్ I

హయ్యర్ సెకండరీ మల్టీ పర్పస్ పరీక్ష

తెలంగాణప్రాంతం ఫలితాలు

మార్చి, ఏప్రిల్ నెలల్లో జరిగిన తెలంగాణ ప్రాంత హయ్యర్ సెకండరీ మల్టీ పర్పస్ పరీక్ష అనుబంధ ఫలితాలు: ఈ దిగువ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రథమశ్రేణి: 802 1085 1186 2080 2086 2088 2105 2106.

ద్వితీయశ్రేణి: 361 371 801 809 814 824 827 834 859 848 1068 1071 1079 1082 1169 1171 1172 1173 1176 1177 1178 1179 1182 1183 1184 1487 1190 1192 1194 1195 1196 1198 1202 1209 1209 1667 1668 1669 1672 1691

2078 2082 2084 2085 2087 2089 2091 2093 2095 2096 2098 2100 2107 2108 2109 2110 2111 2132 2133 2134 2136 2139 2143 2144 2146 2147 2149 2158 2159 2160 2462 2487 2489 2549 2552 2555.

తృతీయశ్రేణి: 359 362 830 851 856 858 844 846 849 933 944 1069 1080 1162 1164 1165 1170 1181 1185 1188 1193 1197 1199 1200 1206 1207 1664 1670 1678 1677 1678 1684.

2079 2090 2097 2135 2141 2146 2156 2461 2463 2464 2466 2467 2487 2488 2550 2553.

తృతీయశ్రేణి (కంపార్టుమెంటల్) 2498 3503 3504 3507 3508 3861 3960 3963 4247 4253 4254.

మాజీ అధ్యక్షుల చిత్రపటాలు

గాంధీజీ భవన్‌లో అలంకరించడానికి సంకల్పం

హైదరాబాదు, జూన్ 21: ఆంధ్ర తెలంగాణా కాంగ్రెసు సంఘాల మాజీ అధ్యక్షులచిత్రపటాలను గాంధీభవన్‌లో అలంకరింపజేయాలని ప్రదేశ్ కాంగ్రెస నిశ్చయించింది.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొట్టాపాటి బ్రహ్మయ్య ఈ సూచన చేశారు. చిత్రపటాలన్నీ ఒకనెలరోజులలోగా తియారుకాగలవని తెలుస్తోంది.

పురపాలకసంఘాలపదవీకాలం ఐదేళ్లకు పొడిగింపు

ప్రభుత్వంతెచ్చినబిల్లుకుశాసనసభఆమోదం

హైదరాబాదు, జూన్ 21 : పురపాలక సంఘాల జీవితకాలాన్ని మూడు నుంచి ఐదేళ్లకు పెంచుతూ ప్రభుత్వం తెచ్చిన బిల్లును రాష్ట్ర శాసనసభ ఇవాళ ఆమోదించింది. 1964 వరకు ఈ బిల్లు అమలుకు రాకూడదంటూ శ్రీ తిరిమెల నాగిరెడ్డి ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది.

ఏ బిల్లు పైనాని ద్వితీయ పఠనంలో వివరంగా చర్చ జరగవచ్చా కూడదా అనే మీమాంసపై శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథం, న్యాయశాఖమంత్రి శ్రీ ఫి. వి. నరసింహారావు, లోక్‌సభలోను, ఇక్కడి సభలోను ఉన్న ఆచారం నిబంధనల సంపతి ప్రస్తావించగా, ఇప్పటి నిబంధనలు మార్చబడేవరకూ, ప్రస్తుత సభ నిబంధనలు తెల్పుతున్న ప్రకారం అవసరించి తీసుకునే సభాపతి అన్నారు.

ప్రజాస్వామ్యమును సక్రమంగా పని చేయించడానికి ప్రస్తుతపు తేర్పాటు జరిగిందని మంత్రి శ్రీ అలపాటి రెండవ బిడేత చర్చకు సమాధానంగా చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చర్చలో పాల్గొంటూ వార్డుల విభజన చట్టం ప్రకారమే జరుగుతుందనీ, ప్రభుత్వం ఇష్టంవచ్చినట్లు వార్డుల విభజన చేసేవట్లయితే, ఇతరపక్షాలు కాగలుండా కాంగ్రెసే నెగ్గేదని అలా జరగలేదని అన్నారు.

బిల్లు మూడవ తడవ పరిశీలించాక, సభ్యులు సవరణను తిరస్కరించి బిల్లుకు ఆమోదం తెలిపారు. శ్రీ వాగిరెడ్డి సవరణకు అనుకూలంగా 54 ఓట్లు, వ్యతిరేకంగా 79. తటస్థంగా ఒకఓటు వచ్చాయి. మొత్తం బిల్లు మూడోదఫా ఓటుకుపెట్టగా బిల్లుకు అనుకూలంగా 88, వ్యతిరేకంగా 54 తటస్థంగా రెండు ఓట్లు వచ్చి బిల్లు ఆమోదింపబడింది. సమావేశం రేపు ఉదయం 9.45 వరకు వాయిదాపడింది.

భారత్ పాక్ శ్రీలంక దేశాల వాణిజ్య రక్షణ

1966 లోగా విడివిడిగా ఒప్పందాలు చేసుకోవాలని ఐరోపా విపణి ప్రతిపాదన

బ్రస్సెల్స్, జూన్ 21 :

బ్రిటన్‌తోసహా విస్తృత ఐరోపా వ్యవస్థ భారత, పాకిస్తాన్, శ్రీలంక, దేశాల వర్తక వాణిజ్యాల రక్షణకు సమగ్రమైన వప్పందాలను ఆ దేశాలతో విడివిడిగా 1966 ఆఖరులోగా చేసుకోవాలని ఆరు ఐరోపా విపణి రాజ్యాలు నేడు సూచించాయి.

బ్రిటిష్ ఐరోపా విపణిదేశాల ఉన్నతాధికారుల సమావేశంలో చేసిన ఈ ప్రతిపాదన ఆ మూడుదేశాల అభివృద్ధి ప్రణాళికల ప్రాముఖ్యాన్ని గుర్తించింది. ఆర్థికకార్యక్రమాల అమలుకు విదేశీద్రవ్యం అవశ్యకతను కూడా గుర్తించింది.

బ్రిటన్ విపణిలో చేరేలోగానే ఇట్టి వప్పందాలుగావించుకోవడానికి సంసిద్ధము వెల్లడిస్తూ, విపణిలో చేరాక మూడుదేశాలతో సంప్రతింపులు ప్రారంభము కొనవలసి హామీనివ్వాలని ఆరు రాజ్యాలు తెలిపాయి. 1970 వరకు సూత్రప్రాయంగా అనుమతులు పుచ్చుకోవాలని కోరాయి. ఈ సంధికాలంలో ఉమ్మడి విదేశీ టారిఫ్‌ను బ్రిటన్, అంచెలవారీగా ప్రతిపదార్థాలపై విధించి అమలుచేస్తుంది. అనగా బ్రిటన్ విపణిలో చేరగానే టారిఫ్‌లో 30 శాతం వర్తింపజేస్తుంది. 1970 నాటికి పూర్తిగా విధిస్తుంది.

ఇక ఇతర పారిశ్రామిక వస్తువులపై (మూడుదేశాలు ఎగుమతిచేసేవి,) టారిఫ్‌ను బ్రిటన్ నిదానంగా వర్తింపజేయాలని క్రికెట్ బ్యాట్స్, బంతులు వంటివి మినహా సూచించాయి.

ప్రతి వస్తువులపై ఉమ్మడి విదేశీ టారిఫ్‌ను మొదటిసారిగా విధించడం వాయిదావేయాలని భారత్, పాకిస్తాన్ సమర్పించిన ప్రతిపాదనను అంగీకరించలేమని ఈ ఆరురాజ్యాలు స్పష్టంచేశాయి. బ్రిటిష్ మార్కెట్లోకి సుంకంలేకుండా ప్రవేశించనిచ్చే ప్రస్తుతపు తేర్పాట్లు కొనసాగనివ్వాలని భారత్ పాకిస్తాన్లు కోరాయి. కాని టారిఫ్‌ను అంచెలవారీగా వర్తింపజేయడంవల్ల ఈ మూడు దేశాల వర్తకం దెబ్బతినేట్లుంటే ఏ విధమైన నివారణ మార్గాలు అవలంబించవచ్చునని విపణి దేశాలు ప్రతిపాదించాయి. దీన్నిబట్టి ఐరోపా సమిష్టి వర్తక్యూటివ్ కమిషన్ ఏదో ఒక నివేదికను తియారుచేస్తుంది. వర్తకం క్షీణిస్తున్నట్లు కనుపిస్తే దిగుమతి కోటాలు పెంచమని సిఫార్సు చేయవచ్చు అట్టి చర్యలనుగురించి ఆ కమిషన్ మూడు నెలల లోగా అంగీకారానికి రాలేకపోతే, బ్రిటన్ విధించే టారిఫ్‌లను తాత్కాలికంగా నిలపమని ఆదేశించవచ్చు. లేదా, దెబ్బతిన్నంతవరకు ఆ వస్తువుల్ని పూడ్చేట్లుగా సుంకంలేని కోటాకు అనుమతించమని కోరవచ్చు.

రాజధానిలో కలప వర్తకుల హర్తాళ్

హైదరాబాదు, జూన్ 20: జంట నగరాలకు చెందిన వందమంది కలప వర్తకులు, అమ్మకం పన్ను విధించినందుకు నిరసనగా నేడు దుకాణాలు మూసివేశారు. కలపమీద నూటికి 2 వంతులు పన్ను విధించారు.

జంట నగరాల కలప వర్తకులసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ రాష్ట్రంలోని ఇతర ముఖ్య పట్టణాలలో సుమారు 400 మంది ఈరోజు హర్తాళ్ జరుపుతున్నారనీ అమ్మకంపన్ను విషయమై ప్రభుత్వానికి ఇదివరలో ఒక మెమొరాండం సమర్పించడం జరిగిందని, ఇప్పుడు మళ్ళీ అందజేస్తామని వెల్లడించారు.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్

మద్రాసు, జూన్ 20: ఈనెల 22 నుండి బెర్లిన్‌నగరంలో ప్రారంభమయ్యే 12 వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి దక్షిణభారత ఫిలిమ్ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ ఉత్తమ చిత్రనిర్మాతకు సంఘ సభ్యుడుగా వెళ్లుతున్నారు. ఫ్రెంచి జర్మనీ ఆహ్వానంపై శ్రీ శ్రీనివాసన్ నేడు బొంబాయి మీదుగా బెర్లిన్‌కు బయలుదేరి వెళ్లుతున్నారు.

టంగుటూరు ఖూనీ కేసు

ముద్దాయికి విధించిన మరణశిక్ష రద్దు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 20: టంగుటూరు హత్యకేసులో కడపజిల్లా అనవసు పెద్దన్నుజ్జి ముద్దాయిలపై విధించిన మరణశిక్షను రద్దుచేస్తూ హైకోర్టు డివిజనల్ బెంచి న్యాయమూర్తులు శ్రీయుతులు చంద్రశేఖర శాస్త్రి, వెంకటేశం తీర్పుచెప్పారు.

టంగుటూరులో ఏసుదాసు అనే వ్యక్తిని హత్యచేశారనే ఆరోపణపై ఏడుగురు ముద్దాయిలు ఉరిశిక్ష విధించబడింది.

ప్రాసిక్యూషన్ కథనంప్రకారం కేసు వివరాలిచ్చి: చర్చి నిర్మాణం విషయంలో ముద్దాయిలకు, మృతునికి మధ్య తగాదా ఏర్పడింది. ఏసుదాసు, అతని సోదరుడు కలసి ముద్దాయిల ఇళ్ళకు నిప్పు అంటించినట్లు ఆరోపించబడింది.

8-8-1961 సూర్యాస్తమయ సమయంలో ఏసుదాసు వెదురుకుండలో ఏడుగురు ముద్దాయిలు ఆయుధాలతో అతనిని ఎదుర్కొని కొట్టి చంపారు.

పెద్దన్నుజ్జి ఏడుగురిపై నేరం రుజువుపడినట్లు ప్రకటించి, శిక్షలు విధించారు.

హైకోర్టు న్యాయమూర్తులు కేసును విచారించినమీదట తీర్పు వెల్లడిస్తూ, మొట్టమొదట ఇచ్చిన రిపోర్టు, ఇతర పరిస్థితులను పరిశీలించి చూస్తే, సంఘటన చీకట్లో జరిగినట్లు, ఋజువవుతోందని, వైద్యపరీక్ష తలూకు పాత్యాంశం ప్రాసిక్యూషన్ కేసును బలపరచలేకపోతోందని, అసుమానాలకు తావులేకుండా ప్రాసిక్యూషన్‌వారు పాత్యాన్ని రూపొందించలేకపోయారని చెప్పారు. ముద్దాయిలను విడుదల చేయాలని ఆదేశించారు.

శ్రీ కె. జయచంద్ర రెడ్డి ముద్దాయిల తరఫున వాదించారు.

కేంద్రసిబ్బందికిగృహ నిర్మాణ సౌకర్యం

36 నెలల జీతం అడ్వాన్సు

న్యూఢిల్లీ, జూన్ 19 : సవరించబడిన పథకం క్రింద కేంద్ర ప్రభుత్వోద్యోగులు స్వంత ఇళ్లు నిర్మించుకోవటానికి వారికి 24 నెలల జీతం అడ్వాన్సుగాగాక 36 నెలల జీతం ముందుగా తీసుకొనవచ్చును. ఈ అడ్వాన్సుకు గరిష్ట పరిమితి రు 35,000.

ఈ విషయాన్ని నేడొక అధికార ప్రకటన వెల్లడిచేసింది.

తక్కువ జీతాలుగల వుద్యోగులు జీతంతో నిమిత్తంలేకుండా రు 4800 వరకు అడ్వాన్సు తీసుకొనవచ్చును.

ఇళ్ళ విస్తరణకై చేసే అడ్వాన్సు మొత్తం రు 10,000 నుండి రు 12,500 లకు పెంచబడింది.

ఈ పథకంక్రింద వుద్యోగులు గ్రామీణప్రాంతాలలో కూడా ఇళ్ళుకట్టుకోవచ్చును.

ఈ పథకం భారతి సివిల్ సర్వీసు ఐ. ఏ. ఎస్. వంటి అ. భా. సర్వీసు అధికారులకు కూడా వర్తిస్తుంది.

ఈ పథకం కేంద్రపాలిత ప్రాంతాలు త్రిపుర, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, అండమాన్, నికోబార్, లక్కదీవి మినికాయ్ దీవుల వుద్యోగులకు విస్తరింపబడింది.

ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ, నాగకొండలు, ట్యూనీ సాగ్ ప్రాంతాల ప్రభుత్వోద్యోగులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. సేనలోని జూనియర్, నాన్-కమిషన్డ్ ఆఫీసర్లకు, నాకా, వైమానిక దళాల్లోని సరిసమాన హోదాలోని అధికారులకు ఈ పథకం విస్తరింపబడింది.

శ్రీ నిజలింగప్ప

మైసూరు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

బెంగుళూరు, జూన్ 21 :

ఇవాళ మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పతో పాటు, శ్రీయుతులు ఎస్. ఆర్ కాంతి (మాజీ ముఖ్యమంత్రి) శ్రీమతి యశోధరి దాసప్ప; ఎం. పి. కృష్ణప్ప, ఎం. వి. రామారావు, ఆర్. ఎం. పాటిల్, కె. మల్లప్ప, డి. దేవగప్ప ఆల్వా, వీరేంద్ర పాటిల్ బి. రాచయ్యకూడా ప్రమాణ స్వీకరించారు. వీరంతా వసుకటి శ్రీ కాంతిమంత్రివర్గంలో మంత్రులుగా ఉన్నవారే. వీరుకాక ఉపమంత్రులుగా, అబ్దుల్ గఫార్, మహమ్మద్ అలీఖాన్ గారల ప్రమాణ స్వీకరించారు. అయిన తరువాత గవర్నర్, ముఖ్యమంత్రి నిజలింగప్పకు పంచదార బిళ్లలిచ్చారు.

నిజలింగప్ప జీవిత సంగ్రహం

కన్నడ భాషమాట్లాడే ప్రజలంతా ఏకరాష్ట్రంలో వుండేటట్లు చేయటానికి సాగిన ప్రజా ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించి ప్రసిద్ధికి వచ్చిన శ్రీ నిజలింగప్ప 1902 డిసెంబరు 10-న జన్మించారు. దావణగిరి, చిత్రాల్‌దుర్గ్, బెంగుళూరు, పూనాలలో విద్యాభ్యాసం చేశారు. 1926-లో హైకోర్టు అడ్వకేట్‌గా మైసూరులో బల్లకట్టారు. అనతికాలంలోనే కాంగ్రెస్ జాతీయోద్యమంలో ప్రవేశించి, 1939-లో కారాగార శిక్ష పొందారు. 1940 లో ఆయన న్యాయవాదిగా వుండరాదని నిషేధించబడింది. 1942 నుంచి 44 వరకూ డిటెన్యూగా వున్నారు. 1945-46 లో మైసూరు రాష్ట్ర కాంగ్రెసుకూ, '46 నుంచి '54 వరకూ కర్నాటక రాష్ట్ర కాంగ్రెస్‌కూ అధ్యక్షుడుగా వున్నారు. 1948 నుంచి 53 వరకూ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల్వం. పార్లమెంటరీ బోర్డు సభ్యుల్వం వహించారు.

భారత్‌కు 135 కోట్లు అమెరికా ఋణం

నాలుగు ఒప్పందాలపై చేవ్రాళ్లు 40 ఏళ్లలో చెల్లించే ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 21:

భారత్‌కు అమెరికా నాలుగుఋణాలు ఇస్తుంది. వీటి మొత్తం రు. 135.8 కోట్లు. ఇందుకు సంబంధించిన ఒప్పందాలపై ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ యల్. కె. ఝా, అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెయిత్ నేడు సంతకాలు చేశారు.

తృతీయ ప్రణాళిక మొదటి ఏడాదిలో ప్రారంభమయ్యే కార్యకలాపాలకు 143 కోట్ల డాలర్ల వరకు విదేశీ ద్రవ్యం ఋణరూపేణా లభింపజేయగలమని అమెరికా సూచించివున్నది. అందుకు అనుగుణంగానే సంప్రతింపు జరిగి నేడు వప్పందాలు కుదిరాయి.

ఈ నాలుగు ఋణాలలో అన్నిటికంటె పెద్దది 20 కోట్ల డాలర్లది. అది అవసరమయిన పారిశ్రామిక సరుకులు, ఎరువుల దిగుమతికి వినియోగిస్తారు. మిగతా మూడు రైల్వేలకు 480 లక్షల డాలర్లు, బండేల్ థర్మల్ కేంద్రం 880 లక్షల డాలర్లు, పరేరీ దీ కోల్ వాషరీ 4.2 మిలియన్ డాలర్లు.

ఈ ఋణాన్ని "అంతర్జాతీయ అభివృద్ధికి అమెరికా సంస్థ"ద్వారా మంజూరైనవి. వాటిని 1963 డాలర్లలో చెల్లించాలి. 40 ఏండ్ల వ్యవధి ఇచ్చారు. మొదటి పదేళ్లలో అసలు తీరాకు ఏమీ చెల్లించనక్కర్లేదు. వడ్డీకూడా ఏడాదికి 3½ శాతం మాత్రమే.

20 కోట్ల డాలర్ల ప్రాజెక్టేతర ఋణంతో ముడిపదార్థాలు, విడిభాగాలు, యంత్రాలు, యంత్ర పరికరాలు, తెప్పించుకోవాలి: మిగతా దిగుమతులు ద్వారా పారిశ్రామిక రంగ విస్తరణ, వున్నవాటి ఉత్పాదకశక్తి హెచ్చింపులకు వీలవుతుంది.

రైల్వేలకిచ్చే ఋణం 480 లక్షల డాలర్లతో 158 డీజెల్ ఇంజన్లు కొంటారు. వీటిని సరుకు రవాణామార్గాలలో వేస్తారు. కొన్నిటిని ఇనుప ఖనిజం రవాణాకు, మరికొన్నిటిని బొగ్గు రవాణాకు (ఉక్కు ఫ్యాక్టరీలకు) వినియోగిస్తారు. భారతి పెట్రోలియానికు అమెరికన్ ఫ్యాక్టరీలలో శిక్షణ నిచ్చేందుకు కూడా ఈ ఋణం వినియోగిస్తారు.

మూడవ ఋణం 880 లక్షల డాలర్లు బండేల్ థర్మల్ విద్యుత్కేంద్రానికి భర్తీ చేస్తారు. ఇక్కడపని 1964 నాటికి పూర్తవుతుంది. దేశంలోకల్లా పెద్ద థర్మల్ విద్యుత్కేంద్రంగా రూపొందుతుంది.

చివరి ఋణంతో పరేరీ దీ కోల్ వాషరీకి కావలసిన విదేశీ ద్రవ్యం సమకూరుతుంది. దీనిని హిందూస్తాన్ స్టీల్ లిమి. నిర్మిస్తున్నది.

భారతి రాజ్యాంగ పరిషత్తులో కూడా సభ్యుడుగా వున్నారు.

1956 లో ప్రస్తుత విశాల మైసూరు రాష్ట్రం అవతరించినప్పుడు శాసనసభ కాంగ్రెస్ పక్షానికి నాయకుడై ముఖ్యమంత్రి అయ్యారు.

ద్వితీయ సార్వత్రిక ఎన్నికల అనంతరం తిరిగి ఆ పదవులు వహించారు. కాని ఒక సంవత్సరమైనా తిరగకముందే పార్టీలో అధికసంఖ్యాకుల ఒత్తిడివల్ల రాజీనామా ఇచ్చారు. దరిమిలా ను 1960 లో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికై ఇప్పటివరకూ ఆపదవిని నిర్వహిస్తున్నారు.

మొన్నటి మూడవ సార్వత్రిక ఎన్నికలలో హోసదురు నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీచేసి, ఓడిపోయారుగాని, తిర్వాత బాగల్‌కోట నియోజకవర్గానుంచి జరిగిన ఉప ఎన్నికలో పోటీలేకుండా ఎన్నికైనారు.

తిరుపతి చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

తిరుపతి, జూను 21: తిరుపతి పురపాలక సంఘాధ్యక్షుడిపై తెచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని గత సాయంత్రం యిక్కడ జరిగిన పురపాలక సంఘం ప్రత్యేక సమావేశం ఆమోదించింది.

అవిశ్వాస తీర్మానాన్ని శ్రీ పి. ఎస్. గురువారెడ్డి ప్రతిపాదించారు. అనుకూలంగా 18 వోట్లు, ప్రతికూలంగా 4 ఓట్లు వచ్చాయి.

చంద్రగిరి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎ. వెంకటాచలరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇద్దరికి ఘనమైన హాలీడే బహుమానం గెలవండి!

ఫోర్‌హాన్స్ హాలీడే కాంటెస్ట్ రు. 10,000 బహుమానములలో

ఇదుగో జీవితంలో ఒక దివ్యమైన హాలిడె బహుమానం గెలుపొందే చక్కని అవకాశం!— మొదటి బహుమానం, ఇద్దరు వ్యక్తులకు, మార్గమందు సుందరమైన రేవు పట్టణములు, కొలంబో సింగపూర్‌లను దర్శించుచూ హాంగ్ కాంగ్‌నకు ఓడలో చుట్టు ప్రయాణం, లేదా మీరు కోరేయదల అతి మనోహరమైన కాశ్మీర్‌లో హాలిడె విహారం. ఖర్చులన్నియు ఫోర్‌హాన్స్ వారు భరింతురు. మరియు మీ హాలిడె దుస్తులను కొనుక్కొనే నిమిత్తం మీకు రు. 1000/- ఇవ్వబడును!— ఫోర్‌హాన్స్ హాలిడె పోటీలో పాల్గొనుటకు ఖర్చు లేదు, కనుక మీ ప్రవేశ పత్రమును (ఎంట్రీ ఫారమ్) తప్పకుండా పంపండి.

1వ. బహుమానం విలువ రు. 5,000



అన్ని ఖర్చులనిహా ఇద్దరికి నాలుగు వారములు విదేశ విహారం. హాంగ్ కాంగ్‌కు ఓడలోచుట్టు ప్రయాణంగాని లేక సుందరమైన కాశ్మీర్‌లోగాని ఎన్నుకోండి. దీనికితోడు హాలిడె దుస్తులకోసం మీకు రు. 1,000 ఇవ్వబడును. లేదా మీకు కావలెనంటే రు. 5,000 రొకంగాని ఇవ్వబడును.

2వ. బహుమానం విలువ రు. 2,000

కొండ విడిదిస్థానం డార్జిలింగ్‌లోగాని లేక తీరక సుందరం (సింగపూరు) లోగాని ఇద్దరికి అన్ని ఖర్చులు సహా రెండు వారములు విడిదిస్థానం, లేదా రు. 2,000 రొకం ఇవ్వబడును.

3వ. బహుమానం విలువ రు. 1,000

'వంకసన్నం' విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం

1956 నిషేధపు టుత్తర్వును సడలించాలని ప్రభుత్వ ప్రతిపాదన

హైదరాబాదు, జూన్ 20: విదేశాలకు ఎగుమతి చేయకుండా నిరోధించడానికి 1956 లో విధించిన నిషేధాన్ని సడలించాలనీ ప్రభుత్వ ప్రతిపాదనను అమలు జరిపివట్లయితే, 'వంకసన్నం' ధాన్యానికి మంచి గిరాకీ అవకాశముందని విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించవచ్చునని శాసనసభ్యులు కొందరు అంటున్నారు. ఈ వార్తలద్వారా తెలుస్తోంది.

దక్షిణాది రాష్ట్రాలలో ఈ రకం బియ్యాన్ని 'బంగారు తీగలంటారు. పక్షిణ బియ్యపు మండలంనుంచి ఎగుమతి చేసే వర్తకులు 'బంపాకియ' అని పిలుస్తారు.

బియ్యపు మండలాలుగా విభజించడానికి ముందు వంకసన్నాల పట్టు, మరబట్టించిన ధాన్యం బొంబాయి కలకత్తా ఉత్తరాది ప్రాంతాలకు ఎగుమతి చేయబడేది. పాకిస్తానకు దొంగరవాణా చేసేవారు. మహారాష్ట్రలో ఈ బియ్యానికి మంచి గిరాకివున్నది.

ఈ గిరాకీనిబట్టి వంకసన్నం బియ్యాన్ని మూగాణి పంటగాను, దారివా పంటగాను విరివిగా పండించడం ప్రారంభించారు

వ్యవసాయశాఖ పర్యవేక్షణ క్రింద విత్తనాలు నాటడంలోను, ఇతర పనులలోను పరిశోధన జరిగింది. పశ్చిమ గోదావరిజిల్లా ఎకరానికి 16 పుట్లు పండింది. ఎగుమతి చేయడానికి ఎక్కువ అవకాశాలు లేకపోయినప్పటికీ రైతులు 'వంకసన్నం' విరివిగా ఉత్పత్తి చేయడానికి కృషి చేస్తున్నారు.

చుండుపావలు, పసిబిడ్డల యొక్క కడుపునొప్పి పోగొట్టును

గ్రైప్ మిక్చర్

ఇందులో శిమనమిచ్చే వాయువార బౌషధము చేరియున్నందున, వెంటనే చంటిపాపలు, పసిబిడ్డలకు అతిస్వల్పమువలన కలిగే కడుపునొప్పులను పోగొట్టును.

బెంగాల్ కెమికల్

కలకత్తా: బొంబాయి: కాన్పూర్. మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు ఆర్.ఎల్. గౌండర్ & కం॥ 50, బందరీ వీధి, మద్రాసు-1.

ఆంధ్రస్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు: మె॥ నత్యనారాయణ ఫార్మసీ, కుమ్మరి వీధి, విజయవాడ-1. & విజయనగరం.

రష్యా యుద్ధాన్ని కోరటంలేదు

రుమేనియా పర్యటనలో ప్రధానిక్రిశ్చేవ్ స్పష్టీకరణ

బుకారెస్ట్ (రుమేనియా), జూన్ 20 'సోవియట్ రష్యా యుద్ధాన్ని వాంఛించటంలేదు. నిరాయుధీకరణ కొరకూ, అణ్వస్త్రపరీక్షలు నిషేధించాలనీ కూడా కోరుకుంటోంది' అని రష్యా ప్రధాని శ్రీ క్రిశ్చేవ్ నడిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో స్పష్టంచేశారు.

సోవియట్ దళాలను వెనుకబడిదారీ వ్యవస్థ దాడి జరిపేపక్షంలో దానిని సమర్థవంతంగా క్రిప్పికొట్టటం జరుగుతుందని ఆయన అన్నారు.

కేసేవా నిరాయుధీకరణ సమావేశాలకు విఘాతం కలిగిస్తున్నందుకు పశ్చాత్యులను శ్రీ క్రిశ్చేవ్ నిందించారు. సోవియట్ దళాల విధానం శాంతి, సమగ్ర సాధారణ నిరాయుధీకరణ అనీ, అయితే పాశ్చాత్య రాజ్యాలవారందు కంగీకరించటంలేదని ఆయన అన్నారు

'అందువల్ల మనం మనశక్తిగల దళాలను తీసుకొస్తాయిలో ఉంచుకోవాలి. శాంతిని రక్షించాలంటే మనం బలంగా ఉండాలి. మీ కృషినుండే బలం ఉద్భవిస్తుంది' అని ఆయన అన్నారు.

చనిపోతున్న పెట్టుబడిదారీ విధానాన్ని ఎంతటి మంత్రి తంత్రి వేసి అయినా పునరుద్ధరించ జాలదని అంటూ శ్రీ క్రిశ్చేవ్ 'పెట్టుబడిదారీ విధానం పాతిపెట్టబడబోతోంది. 'జీవితి న్యాయం' వృద్ధి చెందుతోంది' అని అన్నారు.

రుమేనియా త్వరలో నేసోపలిజాన్ని స్థాపించగలదనీ, ఈ పరిణామం నిశ్శబ్దంగా జరుగుతుందనేదిఅప్రస్తుతమనీ విప్లవాత్మకపరిణతిద్వారా కమ్యూనిజం ప్రపంచవ్యాప్తి పొందగలదనీ ఆయన అన్నారు.

మరో పొద్దినిమిషాలకు సభ ప్రారంభమౌతుందనగా పెనుతుఫాను వీచింది. అందువల్ల శ్రీ క్రిశ్చేవ్ ప్రసంగం 90 నిమిషాలపాటు వాయిదా పడవలసి వచ్చింది.

శ్రీ క్రిశ్చేవ్ నేడు బుకారెస్ట్ నుండి 250 మైళ్లు రైలుప్రయాణంచేసి ఓడెస్సాకి వస్తారు. సోవియట్ ప్రతినిధి బృందపు నాయకుడుగా ఆయన ప్రస్తుతం రుమేనియాలో వారంరోజుల అధికారపర్యటన చేస్తున్నారు.

మెదక్ జిల్లాలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల స్థితి

ప్రభుత్వం ఉద్యోగాలు చూడలేకపోతున్నందుకు ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 20: మెదక్ జిల్లాలోని కందాయి ఎలిమెంటరీ శిక్షణ ఉపాధ్యాయులు, గంజేళ్ళ కోర్సు శిక్షణ పొందిన అభ్యర్థులు ప్రభుత్వం తమకుఉద్యోగాలు చూపించలేనందుకు నిరాందోళన చెలుపుతున్నారు.

ఉద్యోగాలకోసం ఎంతో ఎదురుచూడటమే అన్వేషించి విఫలమనోరథులయిన ఈ ఉపాధ్యాయులు సిద్దిపేట, హనీనాబాదులలో జూన్ 22 వ నిరసన ప్రదర్శనలు జరుపనిశ్చయించారు.

సిద్దిపేట కాంగ్రెసు నాయకులు శ్రీ ఎస్. మల్లారెడ్డి ఒక ప్రకటన చేస్తూ, నిస్సహాయులయిన ఈ ఉపాధ్యాయుల స్థితి నానాటికి దిగజారిపోతోందని, మెట్రిక్యులేషన్ కాని వారికి శిక్షణఅంటూ ఒకటి ప్రవేశపెట్టి, నెలకొల్పుతోంది ప్రభుత్వం చాలా సొమ్ము వెచ్చిస్తోందని, తెలిపారు చాలామంది విద్యార్థులు శిక్షణ పొందారని, వారికిప్పుడు ప్రభుత్వం ఉద్యోగాలు ఏర్పాటు చేయలేక పోతోందని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక నానా గడ్డి పోతున్నారని, అటి శిక్షణనిచ్చేముందు ప్రభుత్వంవారి ఉద్యోగాల ఖాళీల విషయం ఆలోచించాలన్నారు.

సెప్టెంబర్‌లో శ్రీ నెహ్రూ సింహళ పర్యటన

కొలంబోలో వెల్లడి

కొలంబో, జూన్ 17: ప్రధాని శ్రీ నెహ్రూ సెప్టెంబరు నెలలో సింహళదేశం సందర్శించనున్నారని నేడిక్కడ అధికారవర్గాల ద్వారా వెల్లడయింది.

నిర్మాణం పూర్తికావస్తున్న సింహళ ప్రభుత్వ ఆసీగా ఆయుర్వేద పరిశోధనా కేంద్రానికి ప్రారంభోత్సవంజరుపవలసిందిగా సింహళ ప్రభుత్వం ప్రధాని శ్రీ నెహ్రూను ఆహ్వానించింది. ముందట ప్రధాని జూలై నెలలో సింహళదేశం రావలసి ఉన్నదని భావించారు.

సింహళ మాజీప్రధాని కీ. శే బండారునాయకే వర్ధంతి సెప్టెంబరు నెల ఆఖరి వారంలో జరుగనున్నది. ప్రధాని పర్యటన ఆ సమయంలోనే జరుగుతుందని ఇటీవల అధికారవర్గాలు అంచనా వేస్తున్నారు.

శ్రీ నెహ్రూ సింహళదేశాన్ని పర్యటించినప్పుడు భారత, సింహళదేశ ప్రధానులు సింహళదేశంలో పౌరపత్రం కుండా ఇబ్బందుల పాలవుతున్న 00,000 భారతీయుల సమస్యనుగూర్చి చర్చించనున్నారని తెలుస్తున్నది.

పుత్ర వియోగం

న్యూఢిల్లీ, జూన్ 17: మాస్కోలోని భారతి రాయబారి శ్రీ ఎస్. దత్ ఏకైక పుత్రుడు విన్న మాస్కోలో మరణించినట్లు నేడిచటికి వార్త చేరింది

అతడు ఢిల్లీలోని పెయింట్ స్టీవెన్స్ కళాశాల విద్యార్థి. నెలవులకు మాస్కో వెళ్ళి, వారనట న్యుమోనియాతో అకాలమరణం పొందాడు

పరిశోధనాలయాల డైరెక్టరు మహాసభ

జులై 13 నుంచి రాజధానిలో ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 19: జాతీయ పరిశోధనాలయాలలు, సహకార పరిశోధనా సంస్థల డైరెక్టర్ల మహాసభ జులై 18 నుంచి మూడురోజులపాటు జరుగుతుంది.

శాస్త్ర పారిశ్రామిక పరిశోధన డైరెక్టరు జనరల్ శ్రీ పా॥ ఎస్. ఎస్. భాకర్ అధ్యక్షతన జరిగిస్తారు. దేశంలోని 27 జాతీయ పరిశోధనాలయాలు పాలొంటాయి.

కావలెను

P.U.C., S.S.L.C., H.S.C. & Matric పాస్ లేక ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు టెలిఫోన్ ఆపరేటర్లనును, టెలిగ్రాఫ్ ఆపరేటర్లనును, టెలిగ్రాఫిస్టులనును సిగ్నలర్లనును, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లనును 2 నెలలలో ట్రెయినింగ్ యివ్వబడును. మంచి ఉద్యోగ అవకాశములు కలవు. Prospectus & Application Forms కు 50 n.p పంపగలను

A. T. & W. T. COLLEGE, Pothurivarithota, Guntur-1.

20 వ ఆఖరు వారం సెలెక్ట్ - (మద్రాస్) లో

రోజూ మ॥ 2-45; సా॥ 6-15; రాత్రి 9-45 గంటలకు

నుదోడ ముఖర్జీవారి జంగ్లీ (ఈస్ట్మన్ కలర్)

నటనటులు: మ్యూజిపూర్, సైరాబాను, అనూప్ కుమార్, శశికళ

సంగీతము: శంకర్ - జైకిషన్

ఆదివారం ఉ॥ 10 గంటలకు 'భ్యసందడి' (తెలుగు)

వసంతి సౌందర్య రహస్యం...

'నా చర్మ సౌందర్యానికి లక్స్ అనువైనది!'



మురాదే మద్దు వదములు-వసంతి సౌందర్యానికి మార్గ దర్శకం ... లక్స్ టాయ్‌లెట్ సబ్బు! లక్స్‌వాడండి ... దాని సౌమ్యమైన సురగవల్ల పెంపొందే మీ రూప లావణ్యం అపురూప సుందరం. లక్స్ వాడితే ... సర్వవ్యాప్తమైన దాని పరిమళం ప్రత్యక్షంగా మీ అంద చందాలను విస్తరింప జేస్తుంది. లక్స్ వాడండి ... వాసనెల్లి రంగులో, మీ ప్రియమైన తెలుపులో దేనినైనా ఎన్నుకోండి. మీ సౌందర్యానికికూడా అనువైనది కోమలమైన లక్స్.

సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు.

'రంగులు సుందరం... సబ్బులు మనోహరం!' అన్నది సాగనైన సినీమా తార వసంతి

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

LTS. 122-X52 TL

★ అందానికి ★ ఆనందానికి ★ నాణ్యానికి

మోహన్ రేడియోలు

ఆంప్లిఫయర్లు

అద్వితీయం

తయారీదారులు:

మోహన్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,

యిండస్ట్రియల్ ఎస్టేట్, సోమర్లకోట, తూర్పు గోదావరి జిల్లా.

హెడ్ ఆఫీసు: మహమ్మద్ హౌస్, హమామ్ స్ట్రీట్, బొంబాయి-1.

ఆంధ్రదేశానికి సోల్ ఏజంట్లు: మెస్సర్స్ ట్రేడ్ ప్రమోటర్స్, పోస్టు బాక్సు నెం. 530, గాంధీ నగరం విజయవాడ-3.

ఫిలింస్ డివిజన్ కార్యాలయాన్ని బెజవాడకు వెంటనే మార్చాలి

కేంద్రసమాచారశాఖ మంత్రి డా॥ బి. గోపాలరెడ్డికి ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రదర్శకులసంఘం విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 20: ఆంధ్రప్రదేశ్‌లోని ఫిలిం ప్రదర్శకులలో అత్యధిక సంఖ్యాకుల భవిష్యత్ సౌకర్యార్థం సికింద్రాబాద్‌లోని ఫిలింస్ డివిజన్ బ్రాంచి కార్యాలయాన్ని వెంటనే విజయవాడకు మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కేంద్రసమాచార ప్రసారశాఖలమంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డికి ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ గౌరవకార్యదర్శి శ్రీ టి. ఆదివారాయణ యోగేశల విజ్ఞాపనా పత్రాన్ని సమర్పించారు.

డా॥ బి. గోపాలరెడ్డిగారికి, విజయవాడ నియోజకవర్గంనుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యుడు డా॥ కె. ఎల్. రావు, మాజీ ఎం. పి. డా॥ కె. అంబేద్కర్‌గారల్ద్వారా కూడా విజ్ఞాపనా పత్రాలు సమర్పించబడినవి.

విజ్ఞాపనలో యిలా పేర్కొనబడినది: "ఆంధ్ర ప్రదేశ్ అంతటావున్న ఫిలిం ప్రదర్శకుల సౌకర్యంగా వుంటుందనే దృష్ట్యా ఈ ఫిలింస్ డివిజన్ బ్రాంచి కార్యాలయం మొదట విజయవాడలో ఏర్పాటు చేయబడినది. తరువాత, రాష్ట్రంలోని ఫిలిమ్ ప్రదర్శకులలో అధికసంఖ్యాకులు నివసించినా, విజయవాడలో ఫిలిం డివిజన్ బ్రాంచి కార్యాలయం విజయవంతంగా పనిచేసినప్పటికీ ఈ కార్యాలయం సికింద్రాబాద్‌కు మార్చబడినది. ఆంధ్ర ఫిలిమ్ పరిశ్రమకు విజయవాడ ప్రధాన కేంద్రం రాష్ట్రంలోని చలనచిత్ర ప్రదర్శకులలో సగం మందికి పైగా కృష్ణాజిల్లాలోను, విజయవాడకు చుట్టూ 100 మైళ్ళలోపు జిల్లాలలోను వున్నారు. గనుక ఫిలింస్ డివిజన్ కార్యాలయాన్ని విజయవాడలో తిరిగి ఏర్పాటుచేస్తే ఫిలిమ్ ప్రదర్శకులకు చాలా ఉపయోగకరము.

ఇంతవరకు బొంబాయి, నాగపూర్, కలకత్తా, మద్రాసులలోని ఫిలింస్ డివిజన్ బ్రాంచి ఆఫీసులు ఉంటున్నందువల్ల ఆంధ్రప్రదేశ్‌లోని ఫిలిమ్ ప్రదర్శకులు చాలా అసౌకర్యానికి గురవుతున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో 700 మంది ఫిలిమ్ ప్రదర్శకులు వున్నారని, వీరు దేశంలోని ఫిలిమ్ ప్రదర్శకులలో 6 వ శాతం గనుక వారికి ప్రత్యేకంగా ఫిలింస్ డివిజన్ బ్రాంచి కార్యాలయాన్ని రాష్ట్రానికి కేంద్రమవదగిన చోట ఏర్పాటు చేయడము సమంజసమని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ భావించి వున్నదని కూడా."

ప్రభుత్వోద్యోగులు

నూర్గురిపై దర్యాప్తులు

న్యూఢిల్లీ, జూన్ 17: ఏప్రిల్ 1962 లో ప్రత్యేక పోలీసుశాఖ పెట్టిన కేసుల సమీక్షించి 105 మంది ప్రభుత్వోద్యోగులపై బహిరంగ విచారణలు జరుగుతున్నాయి. వారిలో 19 మంది వున్నతోద్యోగులు కూడా వున్నట్టు ప్రకటింపబడింది.

తిరిగి స్కూలుకి...

బిన్నీ బట్టలతో విశిష్టతకు మన్నికకు పేరు పడ్డవి

కనమెంట్ గుడ్డ

స్కూలు యూనిఫారంలకు గౌనులకు అందమైనది

క్రేప్

తెలుపు ఫాస్టల్ రంగులో లోపలి స్కూలుకు

డ్రిల్లులు టస్సారులు

తెలుపులో, రంగులో లేక కాకి . పిల్లల నిక్కర్లకు



QUALITY FABRICS

BINNY & CO. MADRAS LTD.

మీకు కావలసిన బిన్నీ గుడ్డలను కంట్రోలు ధరలకే ఈ పైనులోర్డు గల బిన్నీ వ్యాపారస్థులవద్దనే కొనండి.

బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్

బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారిచే

IWT-BC/SR/1860



కథ, మాటలు — డి.వి.నరసరాజు

పాటలు — నార్ల చిరంజీవి

సంగీతం — బి.గోపాలం

ఛాయా — జి.దొర

కళ — కె.యస్.యస్.మూర్తి

కూర్పు — కె.సత్యనారాయణ

ఈస్టిండియా లీజ్

MOULIS

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone. Madras 22244 & 21747 Hyderabad: 5703